# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 06, జూన్ 2024 | 16 పేజీలు




## ఉత్కంఠ రేపుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం

- తీన్మార్ మల్లన్న వర్సెస్ ఏనుగు రాకేష్ రెడ్డి
- కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్
- భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు


మొదటి ప్రాధాన్యత ఓట్లలో 20వేల ఓట్ల ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న

2 పేజీలో



*వరంగల్ ప్రభాతవార్త :*

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ముగిసాయి. తెలంగాణలో మరో





## గులాబీ అంతర్మధనం

- బీఆర్ఎస్ నేతల్లో కలవరం
- చారిత్రక తప్పిదాలతో కారు కుదేల్
- భవిష్యత్తు రాజకీయ మనుగడపై నేతల్లో చర్చలు
- క్యాడర్ లేని లీడర్ల క్యారెక్టర్‌పై ప్రధాన పార్టీలు గుర్రు

*ములుగు క్రైం, ప్రభాతవార్త :*

గులాబీ నేతల్లో అంతర్మధనం మొదలైంది. నిన్న మొన్నటి వరకు గంభీరంగా ఉన్న ఆ పార్టీ నేతలు ఈ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో ఏమీ పాలుపోని స్థితికి చేరుకున్నారు. ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా ఆ పార్టీ నేతల పరిస్థితి నెలకొంది. ఇప్పటికే చారిత్రక తప్పిదాలతో కుదేళ్ళయిన కారు పార్టీ మనుగడ మున్ముందు ప్రశ్నార్థకరంగా మారింది. భవిష్యత్తు రాజకీయ మనుగడపై ఆ పార్టీ నేతల్లో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. కళ్ళముందే జరిగిన నష్టానికి కారు పార్టీ నేతలు సమాలోచనలో పడ్డారు. పార్టీలో ఉండలేక, ఇతర పార్టీలో చేర్చుకునే అవకాశం లేక రెంటికి చెడ్డ రేవడిలాగా ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లాలో నెలకొన్న బీఆర్ఎస్ నేతల పరిస్థితిపై ప్రభాతవార్త అందిస్తున్న రాజకీయ కథనం

**-బీఆర్ఎస్ నేతల్లో కలవరం**

తెలంగాణ తెచ్చింది మేమే అంటూ గొప్పలకు పోయి తెగ డబ్బాలు కొట్టిన కారు పార్టీ నేతలు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల దెబ్బకి కకావికలం అయ్యారు. పైసలుంటే పని ఏదైనా చెయ్యేచ్చు అనే అహంకార దోరణితో పదవిలో ఉన్న పదేళ్ళు ప్రతిపక్ష నేతలను తిట్టని తిట్లు లేవు. నీళ్ళు, నిధులు, నియామకాలు పేరుతో

2 లో..

## ఖంగుతిన్న జంపింగ్‌లు



### ఝులక్ ఇచ్చిన ఓటర్లు

### బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఇద్దరికీ తప్పని ఓటమి

### వరంగల్‌లో అరూరి, మహబూబాబాద్‌లో సీతారామ్‌నాయక్ పరాజయం

2 లో..


*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

బెల్లం చుట్టూ ఈగల్లా.. అధికారం చుట్టూ కొందరు నేతలు నిలకడ లేకుండా వ్యవహరిస్తారు. ప్రజలేవరూ ఇదేమీ గమనించలేదని భ్రమిస్తారు. కానీ, ప్రజాతీర్పులో మాత్రం ఈ మేరకు తేడా కొడుతుందని ఫలితాల్లో తేలిపోయింది.






## దర్జాగా ఇసుక దందా



- ఇసుక దందాపై అధికారుల నియంత్రణేదంటున్న ప్రజలు
- రాత్రి అయ్యిందంటే గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్ల వేగానికి బయపడుతున్న ప్రజలు
- ఇసుక నియంత్రణ బాధ్యత ఏ శాఖదో తేల్చాలంటున్న జనం
- అక్కడక్కడ ఇసుక డంపులున్నా పట్టించుకునే వారే లేరంటూ ప్రజల ఆరోపణలు
- రాత్రి 9నుండి ఉదయం 7లోపు ఇసుక రవాణాకు పర్మిషన్ ఏవరు ఇచ్చారు ?

*నెల్లికుదురు, ప్రభాతవార్త*

తొర్రూరు డివిజన్‌లో ఇసుక దందాకు అడ్డుఅదుపు లేకుండా పోయింది.దర్జాగా ఇసుక దందా కొనసాగుతూనే ఉందని,ఎన్ని ఆరోపనలు చేసినా పత్రికల్లో ఇసుక దందాపై కథనాలు వచ్చినా ఇంతవరకు అధికారులేవ్వరు ఇసుక నియంత్రణ దిశగా అడుగులు వేయడం లేదని,రాత్రి అయ్యిందంటే గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్ల అధివేగపు శబ్దాలు,ఎక్కడ అక్కిడెంట్లు అవుతాయనే భయాలు మమ్మల్నీ వెంటాడుతున్నాయని,డివిజన్‌లో ఉన్నటువంటి ఆకేరువాగు పరివాక గ్రామాలు పెద్దవంగర



8 లో..

# గులాబీ అంతర్మథనం

**మొదటి పేజీ తరువాయి**

పేరుతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నేనే రాజు … నేనే మంత్రి .. అనే వికృతి ధోరణితో చోటా మోటా నుంచి కారు పార్టీ అధినేత వరకు కన్ను మిన్ను కాకుండా ప్రవర్తించి శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో తీవ్ర ప్రజాగ్రహాన్ని మూట కట్టుకున్నారు. గడిచిన శాసనసభ ఎన్నికల్లో తమ ఓటమికి కారణం ప్రజలే అని, ప్రజలే తప్పుడు ఆలోచనలతో ఇతర పార్టీలకు ఓట్లు వేశారనే అహంభావ దోరణితో పలు వేదికలుగా కారు పార్టీ అధినేత కూసిన కారు కూతలతో, పదేళ్ళు అధికారంలో ఉన్న పార్టీకి ప్రజలు దూరమయ్యారనేది వాస్తవం. ఇదే అంశం పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పార్టీని తీవ్రంగా దెబ్బతీసింది. ఇదే పంథాలో ములుగు జిల్లాలో కొందరు చోటా మోటా నాయకులు ఇప్పటికి తమ అహంభావ వైఖరిని పోగొట్టుకోకపోవడంతో కార్యకర్తలకు దూరమైన ఆ పార్టీ అవకాశాలను దారుణంగా దెబ్బ తీసింది. శాసనసభ ఎన్నికల్లో పరాజయం మూటకట్టుకున్నా బీఆర్ఎస్ పార్టీకు చెందిన పలువురు నేతలకు ఇంకా తల పొగరు తగ్గలేదనే వాదన బలంగా వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీ నేతలు స్టార్ క్యాంపెనర్లను రాజకీయ ప్రచారానికి వాడుకున్నా ములుగు నియోజకవర్గంలో కారు స్పీడు అందుకోలేదు. హస్తం దెబ్బకు కుదేలయ్యాయి. ములుగు జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పలు రాజకీయ సభలలో వారు ప్రసంగించిన తీరు ఆకాశానికి నిచ్చెన వేసినట్టుగా ఉండేది. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నాకే పరిమితమైన క్షణం నుంచి ఘోర పరాజయం మూట కట్టుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు తమ భవిష్యత్తు కార్యాచరణపై ఎటు పోవాలో తెలియక మదన పడుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పెద్దగా ఓటు బ్యాంకు నిలుపుకోలేకపోయింది. ఒకవైపు లిక్కర్ మాఫియా, కాళేశ్వరం అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌లతో సతమతం అవుతున్న బీఆర్ఎస్‌కు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారి పార్టీ భవిష్యత్తు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిస్థితులలో జిల్లా, మండల స్థాయి నాయకులు ఏ పార్టీలోకి దూరాల అని సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో బీఆర్ఎస్ పార్టీ చోట మోట నేతలతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు పనిలేదు. రాష్ట్రంలో కీలకమైన ఎన్నికల కాలం ముగిసింది. ఇప్పుడున్న పరిస్థితులలో ఆయా పార్టీలు కూడా బీఆర్ఎస్ నేతలను ఆహ్వానించే పరిస్థితి లేదు. జిల్లా, మండల స్థాయి నాయకులు ఇప్పుడు ఎవరైనా పార్టీ మారడానికి చూస్తున్నా … అది కేవలం వారి రాజకీయ మనుగడ కోసం అన్నది నిజం. ఎందుకంటే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను అవమానించిన వారి తీరు శృతిమించింది. అందుచేత ఏమైనా కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటారా అనే భయంతో కొందరు నాయకులు వణికి పోతున్నారు.

# ఖంగుతిన్న జంపింగ్‌లు

**మొదటి పేజీ తరువాయి**

పార్టీ పిరాయించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో చేరి టికెట్ సాధించి.. ఎంపీలుగా మారాలనుకున్నారు. కానీ, మరోకటి తలిస్తే..దైవమొకటి తలచినట్లు ఈ ఇద్దరు ఓటమి చెందారు. రెండు పర్యాయలు వరుసగా వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి గత ఏడాది చివరలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. పదవులు లేకుంటే ఉండలేమని నిచ్చయించుకున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన అరూరికి ఆర్థిక, అంగ బలం ఉంది. దీంతో పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ సీటు ఆశించారు. కానీ ఈ సీటును కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు కేటాయించారు. అప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలై బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోవడంతో వెంటనే ఆమె కాంగ్రెస్‌లో చేరి ఎంపీ సీటు దక్కించుకున్నారు. దీంతో వరంగల్ ఎస్సీ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని బరిలో దింపాలనే బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్న క్రమంలో అరూరి వైపు అధిష్టానం మొగ్గు చూపింది. దీనికితోడు వరంగల్ లోక్‌సభ పరిధిలో మాదిగ ఉపకులాల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన జనాభా అధికంగా ఉండడంతో అయనకు కలిసి వస్తుందని నాయకుల నమ్మకం. కానీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేక పవనాలు ఉండడంతో ఏండ్ల తరబడి కొనసాగిన పార్టీని వదిలి వ్యూహాత్మకంగా అరూరు రమేష్ రాత్రికి రాత్రే బీజేపీ తీర్థ పుచ్చుకున్నారు. వెంటనే బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ కూడా బీఆర్ఎస్ టికెట్ ఆశించారు. కానీ, అక్కడ సిట్టింగ్ ఎంపీ మాలోతు కవితకు తిరిగి టికెట్ కేటాయించారు. దీంతో వెంటనే సీతారాంనాయక్ బీజేపీలో చేరి మహబూబాబాద్ ఎంపీ టికెట్ దక్కించుకున్నారు. ఈ రెండు స్థానాల్లో జంపింగ్ జపాంగ్‌లకు ఓటర్లు షాక్ ఇచ్చారు. వరంగల్ ఎంపీ స్థానంలో అరూరి రమేష్(బీజేపీ) 3,55,875 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలవగా, సీతారాం నాయక్(బీజేపీ) 1,08,775 ఓట్లు సాధించి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు.

**బీఆర్ఎస్ కనుమరుగు..**

బీఆర్ఎస్ వరంగల్, మహబూబాబాద్ సిట్టింగ్ స్థానాలు కొల్పోయింది. వరంగల్ ఎంపీ స్థానం బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు 2015, 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన కారు.. ఈ సారి మూడో స్థానంతో సరిపెట్టకోవలసి వచ్చింది. బీఆర్ఎస్ నుంచి హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్‌ను బరిలోకి దించింది. ఇతను 2,30,820 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. అలాగే మరో సిట్టింగ్ స్థానం మహబూబాబాద్‌లో మాలోతు కవిత 2,62,416 ఓట్ల సాధించి రెండో స్థానంలో నిలిచింది. దీంతో బీఆర్ఎస్ ఓట్లు దారుణంగా తగ్గిపోవడంతో ఆ పార్టీ గడ్డుకాలం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## మొక్కలు పెంచడం బాధ్యతగా తీసుకోవాలి: డివైఎఫ్ఐ

హన్మకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం బాధ్యతగా తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమేఖ్య(డివైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం 49వ డివిజన్ ప్రగతినగర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనాలోచిత మానవులు చర్యల వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న అనార్ధల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం వంటి కొన్ని సందర్భాలలో మొక్కలు నాటడం పరిమితం కాకూడదని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగాలని సూచించారు. నాటిన మొక్కలు సాఫీగా ఎదుగుదలకు, నిశ్చింతగా బతకాలంటే వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కర్నకర్, సముద్రాల అనిల్, మురళి, చామంతి, శారదా, శ్రీవేణి, ప్రశాంత్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాజిపేట మండలంలో యువతి దారుణ హత్య

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:



కాజీపేట మండల శివారు అమ్మవారిపేటలో యువతి హత్య కలకలం రేపింది. కాజిపేట మండలం అమ్మవారిపేట ప్రాంతం లోని సాయినాథ్ రియల్ ఎస్టేట్ వెంచర్(భట్టుపల్లి నుండి ఉర్సుగుట్ట వెళ్లే దారి)లో సుమారు 30 ఏళ్ల వయస్సు గల యువతిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. బుధవారం కాజీపేట మండలం ఉర్సు గుట్ట సమీపంలోని అమ్మవారి పేట ప్రాంతంలో హత్య చేసిన దుండగులు యువతి ముఖంపై బండరాళ్ళతో కొట్టి చంపిన ఆనవాళ్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన. దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# ఉత్కంఠ రేపుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం

**మొదటి పేజీ తరువాయి**

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ముగిసాయి. తెలంగాణలో మరో వరంగల్ - ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితం ఉత్కంఠ రేపుతోంది. బుధవారం ఉదయం 8 గంటల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హోసింగ్ గోదాములో కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం ప్రారంభించింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికవడంతో తన పట్టభద్ర ఎమ్మెల్సీ పదవిని వదులుకోవడంతో ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. గత నెల 27వ తేదీన నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాల్లో పోలింగ్ నిర్వహించారు. దీంతో ఇక్కడ నిర్వహించిన ఎన్నికల బరిలో బీర్ఎస్ పార్టీ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న, బీజేపి నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ పడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ శాతం 72.44 నమోదైంది. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 605 పోలింగ్ స్టేషన్లలో నమోదైన ఓట్లను మూడు విడతలుగా లెక్కించే విధంగా ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3.30 నిమిషాల వరకు బ్యాలెట్ బండిల్స్ కట్టె ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఆ కట్టలను లెక్కించే పని ప్రారంభించారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో పాటు చెల్లని ఓట్లను మొదట తొలిగిస్తారు.

**లెక్కింపు ప్రక్రియ ఇలా...**

నల్లగొండలోని వేర్ హౌసింగ్ గోదాములోని 4 హాల్స్‌లో మొత్తం 96 టేబుల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కూడా కలిపి లెక్కిస్తారు. 24 గంటల పాటు ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు దశల వారీగా సిబ్బంది పనిచేయనున్నారు. ఒక్కో షిఫ్ట్‌లో 900 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 2800 వేల మంది సిబ్బంది బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం సిబ్బందిని నియమించారు. మొత్తం పోలైన ఓట్లు గలవు. తొలి ప్రాధాన్యత ఓట్లు పూర్తయ్యేసరికి అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లపైన, గెలుపు కోటాపైన స్పష్టత వస్తుంది. అప్పటికీ ఏ అభ్యర్థి గెలుపు కోటా ఓట్లు సాధించలేకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను మొదలుపెడతారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ రౌండ్‌ను ప్రారంభిస్తారు. ఆయనకు బ్యాలెట్‌లో పడిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను ఆయా అభ్యర్థులు వారీగ పంచుతూ వస్తారు. ఇలా ఒక్కో అభ్యర్థిని కిందినుంచి పైకి ఎలిమినేట్ చేస్తూ కౌంటింగ్ కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఏ అభ్యర్థకైనా గెలుపు కోటా ఓట్లు వస్తే అక్కడితో కౌంటింగ్‌ను నిలిపివేసి విజేతను ప్రకటిస్తారు. అయితే మొత్తం 52 మంది బరిలో ఉండడంతో ఎలిమినేషన్ ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగే అవకాశం ఉంది. కిందటిసారి ఎలిమినేషన్ రౌండ్‌కే 44 గంటల సమయం పట్టింది. ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలోనూ విజేత తేలకపోతే తృతీయ ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించనున్నారు. కానీ ఇంతవరకు తృతీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు.

**కౌంటింగ్ కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంది: కలెక్టర్ హరిచందన దాసరి**

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ కొనసాగుతోందని ఒక్కో రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు జరుగుతుందని రిటర్నింగ్ అధికారి హరిచందన తెలిపారు. ఏడు రౌండ్లలో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం తేలకపోతే...రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. అధికారులు కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన ప్రకటించారు. 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ కౌంటింగ్ కేంద్రం దగ్గర గుమికూడవద్దని ఎస్పీ చందన దీప్తి ఆదేశించారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు అందరూ సహకరించాలన్నారు. ఇంకా కోనసాగుతున్న 96 వేల ఓట్ల మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు, చెల్లని ఓట్లు వేరు చేసే ప్రక్రియ, మిగిలిన 2 లక్షల 40 వేల 13 ఓట్ల లెక్కింపుకు రేపు ఉదయం వరకఉ పట్టనున్న సమయం. 96 వేల ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో పోటీ పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి. భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థ తీన్మార్ మల్లన్న అధిక్యం, ఇప్పటివరకు లెక్కించిన ఓట్లలో తీన్మార్ మల్లన్న లీడ్, సెకండ్ ప్లేస్ లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, లీడ్‌లో ఉన్న మల్లన్న, ఈ ట్రెండ్స్ ఇలానే కొనసాగుతుయాని తీన్మార్ మల్లన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

### -జాతీయ పర్యావరణ ద్రోణాచార్య అవార్డు గ్రహీత టీవీ అశోక్ కుమార్

హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా హను మకొండ న్యూ శాయంపేట బస్తీ బడిలోని ఆత్మీయ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. జాతీయ పర్యావరణ ద్రోణా చార్య అవార్డు గ్రహీత టీవీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీ బడి పిల్లలు, తల్లిదండ్రుల సహకారంతో దాదాపు 50 మొక్కలు శాయంపేట లెక్చరర్స్ కాలనీలో 40 ఫీట్ల రోడ్డు పొడవున పెట్టి ఒక్కొక్క మొక్కను ఒక్కొక్క విద్యార్థికి బాధ్యతలను ఇవ్వడం జరిగింది. మొక్క రక్షణ బాధ్యతను విద్యార్థులు స్వీకరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.. న్రపతి వ్యక్తి తన జీవితంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని ఎన్ని మొక్కలు నాటితే అంత పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్లి ఉపేందర్ రెడ్డి, రమాదేవి, వెంకటగిరి, నిర్మల, శ్రీనివాస్, వనపర్తి పద్మావతి, చంద్రశేఖర్, శ్యామ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 25 సంవత్సరాలు ఈ కార్యక్రమం నిర్విరామంగా ప్రతి సంవత్సరం వివిధ కాలనీలలో, గ్రంథాలయాల్లో, పాఠశాలలో విద్యార్థుల చేత నిర్వహించడం జరుగుతుంది.

# అభివృద్ధి పనులకు ఇసుక అనుమతులు ఇవ్వాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*కాటారం, జూన్ 5, ప్రభాతవార్త*



ప్రభుత్వ అభివృద్ధి పనులకు, నిర్మాణాలకు ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండలంలోని మానేరు నది ఇసుక రీచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటారం మండలంలోని పలు ప్రభుత్వ అభివృద్ధి పనుల రీత్యా ఇసుక రవాణా కోసం విలాసాగర్ గ్రామ సమీపంలో మానేరు నది నుండి ఇసుక రవాణాకు అవకాశం ఇవ్వాలని అన్నారు. 5 హెక్టార్లకు గాను నీటి సామర్థ్యాన్ని పరిశీలించి నివేదికలు అందజేయాలని భూ గర్భ జలవనరుల శాఖ అధికారిని ఆదేశించారు. ఇందుకు గాను మొత్తం 12.5 ఎకరాలకు ఒక బౌండరిని ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా కాంట్రాక్ట్ పనులను గాని ఇతరత్రా ప్రయివేట్ నిర్మాణాలకు కానీ ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చినా, అక్రమంగా ఇసుక రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు కావలిసిన అనుమతులు, ఈసీలను సిద్ధం చేసి త్వరితగతిన నివేదికలలు అందజేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి జయరాజు, భూ గర్భ జలవనరుల అధికారి శ్రీనివాసరావు, కాటారం తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్దారంలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

### పాల్గొన్న మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్

*గణపురం, జూన్ 5, ప్రభాతవార్త*



మండలంలోని బుద్దారం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతర బుధవారం పెద్దమ్మ తల్లి బోనం అచ్చునురి స్వామి, ముదిరాజ్ కులస్తులు కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల జాతరకు ముఖ్య అతిధిగా మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పాల్గొని పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ముదిరాజ్ కులస్తులందరి పై ఉండి ఈ సంవత్సరం పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లవేణి రవి, పెద్దమనుషులు మాల రవి, నిరటి రమేష్, మల్లవేణి సారంగం, అచ్చునురి రమేష్ ఉపాధ్యక్షులు అల్లం స్వామి, ముదిరాజ్, మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మాల రమేష్, జిల్లా నాయకులు మాల భద్రయ్య, గుళ్లరాజు కుమార్, మల్లవేణి వేణు, రాజ్ కుమార్ ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**SHORT E-TENDER NOTICE**

E-Tenders are invited for **"PIECE RATE CONTRACT OF DIFFERENT OPERATION OF PROCESSING AND PACKING OF SEEDS AT AREA OFFICE WARANGAL UNDER REGIONAL OFFICE, SECUNDERABAD"**. The Bid may be Seen & downloaded from NSC portal/website https://indiaseeds.enivida.com and www.indiaseeds.com. The last date for submission of Bids is **14.06.2024 at 02.00 P.M. and will be opened on same day at 02.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

**F. No. Engg 11(01)/Rate Contract/**
**NSC: HYD/24-25**
**DATED: 05.06.2024**

(A BRITTO)
REGIONAL MANAGER


# పర్యావరణాన్ని కాపాడితే అది మన ప్రాణాలను కాపాడుతుంది

### -పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*






భూమిపై మానవ మనుగడ సజావుగా సాగాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలని జయశంకర్ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి స్థానిక అంబెడ్కర్ చౌరస్తా మీదుగా పర్యావరణ అవగాహన ర్యాలీ సాగింది. జయశంకర్ విగ్రహం నుండి తిరిగి జిల్లా కోర్టుకి చేరింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ...ప్రజలంతా పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. యావత్తు ప్రపంచం పర్యావరణ సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేటి తరుణంలో ప్రజలంతా మేల్కొని విరివిగా చెట్లు నాటే కార్యక్రమాలు చేపట్టాలన్నారు, వాయు కాలుష్యం నిర్మూలించాలని, భూగర్భ జలాలను కాపాడుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని జడ్జి అన్నారు అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి. విష్ణువర్ధన్ రావు, అడిషనల్ పి.పి. రఫీక్, న్యాయవాదులు, పొలిసు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీలను సన్మానించిన నారాయణ రెడ్డి

*కాటారం, జూన్ 5, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంతో బీజేపి పార్టీ ఎన్నికల్లో లోక్ సభ ఎంపీలు గా ఘన విజయం సాదించిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలను బీజేపి నాయకులు చల్లా నారాయణ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ శాసనసభ్యులు శపలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపి నాయకులు ఉన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ వద్ద భూపరీక్షలు

*మహాదేవపూర్ (కాటారం), జూన్ 5, ప్రభాతవార్త*

మేడిగడ్డ బ్యారేజ్ లో సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ నిపుణులు భూపరీక్షలు ప్రారంభించారు. బ్యారేజ్ నిర్మాణంలో ఉపయెగించిన మట్టి, మెటీరియల్ నమూనాలను సేకరిస్తున్నారు. బ్యారేజ్ కుంగిన పిల్లర్ల వద్ద 25 ఫీట్ల మేర డ్రిల్ చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూభౌతిక, భూ సాంకేతిక పరీక్షలను నిపుణులు పర్యవేక్షిస్తున్నారు.




**राष्ट्रीय बीज निगम लिमिटेड**
क्षेत्रीय कार्यालय, 17-11, तुकाराम गेट, लालागुडा,
सिकंदराबाद-500017 (तेलंगाना)
फ़ोन: 040 -27731152, 27730635
ई-मेल - rm.secunderada@indiaseeds.com

**निविदा आमंत्रण सूचना**

क्षेत्रीय कार्यालय सिकंदरबाद के अंतरगर्त आने वाले प्रक्षेत्र कार्यालय वारंगल में "बीजों के प्रसंस्करण और पैकिंग हेतु पीस दर अनुबंध पर विभिन्न कार्य" के लिए दो-बोली प्रणाली (तकनीकी बोली और मूल्य बोली) के तहत ई-निविदाएं आमंत्रित की जाती हैं। बोली दस्तावेज़ एनएसई वेबसाइट https://www.indiaseeds.com/ और ई-निविदा पोर्टल https://indiaseeds.enivida.com/ से देखे और डाउनलोड किए जा सकते हैं। निविदा जमा करने की अंतिम तिथि 14.06.2024 अपराह्न 02.00 बजे तक है। और उसी दिन अपराह्न 02.30 बजे के बाद तकनीकी बोली को खोला जाएगा। विस्तृत नियम एवं शर्तें को निविदा दस्तावेजों से देखा जा सकता हैं।

कोई भी सूचना और बदलाव केवल एनएससी वेबसाइट पर ही सूचित किया जाएगा।

फा. सं. 11(01)/दर अनुबंध/एनएससी:हैदराबाद/23-24/
दिनांक : 05.06.2024

(ए ब्रिटों)
क्षेत्रीय प्रबन्धक

# ఎమ్మెల్యే కృషితో ఎంపీగా కడియం కావ్య గెలుపు

## -14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

*పరకాల, జూన్ 5, ప్రభాతవార్త*

వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతోనే వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గెలుపు సాధ్యమైందని పరకాల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుండి తొలిసారి రాజకీయ అరంగేట్రం చేసి మొదటి దఫలోనే విజయాన్ని సాధించిన కడియం కావ్యకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్‌ను కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్యే అన్ని నియోజకవర్గాలను సమన్వయ పరిచి కావ్య గెలుపు నల్లేరుగా నడకగా మార్చారన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని ఆమె అన్నారు. కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేసి కోట్లాదిమంది సామాన్యుల సాధక బాధలు తెలుసుకున్నారని అన్నారు. ఆయన చేసిన యాత్ర దేశ ప్రజలలో ఒక విశ్వాసాన్ని నింపిందని అన్నారు. తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సీట్లు గెలుపొందడం వెనుక సీఎం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కృషి చేశారని అన్నారు. గతంలో మూడు సీట్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎనిమిది సీట్లు కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీలుగా పోటీ చేసి ఘన విజయం సాధించిన వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం కోసం ఏడు నియోజకవర్గాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి విజయాన్ని చేకూర్చిన వారందరికీ ఎమ్మెల్యే తరపున మార్క ఉమదేవి రఘుపతి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -ఎక్సైజ్ సీఐ తాతాజీ

*పరకాల, జూన్ 5, ప్రభాతవార్త*

కాలుష్య రహిత వాతావరణం ఏర్పర్చేందుకు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వన సంరక్షణ సమితి, ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో కాట్రపల్లి గ్రామంలో డేన్స్ ఫారెస్ట్‌లో భాగంగా 200 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు కలుషిత వాతావరణాన్నికి గురై ఎన్నో బాధలు పడుతునా న్నరన్నారు. మొక్కలు నాటడంతో స్వచ్ఛమైన గాలితో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, అందుల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములైనప్పుడే కార్యక్రమం విజయవంతమవుతోందన్నారు. అనంతరం ప్రజ్వల్ రైతు సంఘం మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షణకు 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా చాలా కార్యక్రమాలు నేల నీరు పర్యావరణం బాగు చేయటం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ సాగులో వివిధ ఎరువులు, పురుగు మందులు నేలకు అందించడం వల్ల నేల సారం తగ్గి నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడులు సాధించలేక పంటల్లో పురుగుమందులు పిచికారిలా అనంతరం ఆ ఖాళీ డబ్బాలను నీటిలో కడగడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి ఈ ప్రభావం అంతటికూడా పర్యావరణ మీద పడి అధిక ఉష్ణోగ్రత ఏర్పడతయాన్నారు. ఇటీవల వడగాలులే దీని కారణమని ఉష్ణోగ్రత ఈ ఏడాది 45 డిగ్రీలు పెరిగాయని 55 డిగ్రీలు పెరిగిన ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు అని వివరించారు. పర్యావరణ పరిరక్షించే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను ఇంటి చుట్టు నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన పరిరక్షణ సమితి, అటవీ శాఖ అధికారులు రతన్ లాల్, ప్రవీణ్, ప్రజ్వల్, రైతు ఉత్పత్తి దారుల సంఘం సిబ్బంది, సునీల్, తిరుపతి, గౌస్, రవిచందర్, భానుమతి తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

*పోచమ్మ మైదాన్, జూన్ 5, ప్రభాతవార్త*






గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ, ఐటిసి-వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 59వ డివిజన్ భవాని నగర్‌లో కమిటీ సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. కమిటీ హాల్‌లో మొక్కలు నాటారు. అనంతరం హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటిసి-వావల్, ఫీల్డు కోఆర్డినేటర్ దోమ పవన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గోల్కొండ శ్రీను మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిషేధిత ప్లాస్టిక్‌ను వాడకుండా దానికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగ్స్ అలాగే జూట్ బ్యాగ్స్‌ను వాడాలని అంతేకాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడంతో పాటు వాటిని సంరక్షించాలని, అదేవిధంగా చెత్తని రోడ్లపై వేయకుండా తడి, పొడిగా వేరు చేసి స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందజేసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ కమిటీ సభ్యులు నర్సింహమూర్తి, టి.దామోదర్ రెడ్డి, గుడి లక్ష్మారెడ్డి, జె.జనార్ధన్‌రావు, శ్రీధర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గొల్కొండ శ్రీను, ఐటిసి-వావ్ ఫీల్డు కోఆర్డినేటర్ పవన్, డిఆర్‌సిసి ఆపరేటర్స్, కాలనీ కమిటీ సభ్యులు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.




# ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం

## -బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్

*పరకాల, జూన్ 5, ప్రభాతవార్త*



కేంద్రంలోకి ముచ్చటగా మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ అన్నారు. మంగళవారం వెలువడిన లోక్ సభ ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపి పాలననే కోరుకు ంటునా న్నరని అందుకే ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయని ఆయన పేర్కొన్నారు. దేశానికి బిజెపియే మంచి పరిపాలన అందించగలదన్న విశ్వాసం ప్రజల్లో ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఉన్న ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు చేరాయని అని తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం లేకపోతే ఎంతో నష్టపోతామని ప్రజలు గమనించి ఓట్లు వేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత ఆహార భద్రత పథకంతో 80కోట్ల మందికి బియ్యం పంపిణీ చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. పీఎం కిసాన్ సన్ నిధి ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.6వేల ఆర్థిక సాయం అందిస్తున్నారని, గత 10 ఏళ్లలో దేశం సాధించిన అభివృద్ధి వేగంగా మరింత ముందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలో సాగనున్నట్లు తెలిపారు. మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని, బిజెపికి అనుకూలమైన మెజారిటీని ప్రజలు ఇవ్వడం పట్ల నిరంజన్ ధన్యవాదాలు తెలియజేశారు.

# చెల్పూర్ లో అక్రమంగా తరలిస్తున్న 120 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

*గణపురం, జూన్ 5, ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్ అక్రమంగా తరలిస్తున్న 120 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తెలిపారు. స్థానిక ఎస్సై వివరాల మేరకు...మండలంలోని పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారి చెల్పూర్ లో బుధవారం ఉదయం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో డీసీఎం వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం వాహనంలో గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన మాదాసు వంశీకృష్ణ డీసీఎం వాహనం డ్రైవర్ కావాటి రాజు పై పోలీసులు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని పంచనామా నిర్వహించిన అనంతరం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికసాధికారితకై ఉద్యమించాలి



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

మహిళా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం స్ఫూర్తితో మహిళా రాజకీయ, ఆర్థిక సాధికారతకై ఉద్యమించాలని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం హన్మకొండలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవం సదస్సుకు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ మహిళా హక్కుల పరిరక్షణకై నూతన మహిళా చట్టాల కోసం మహిళల జీవన హక్కుల పరిరక్షణ కోసం 1954, జూన్ 4వ వేతిన కలకత్తాలో అరుణా ఆసఫ్ అలీ రేణు చక్రవర్తి అజారా బేగం విమల ఫరోకి గీత ముఖర్జీ వంటి అనేకమంది మహిళా నాయకురాళ్ల ఆద్వర్యంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆవిర్భవించిందని 70వ సంవత్సరాలుగా మహిళల హక్కుల సాధనకై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లలిత, తిరుమల, ఎండి అమీనా, మండలి లక్ష్మి, నిమ్మల మాలతి, బైగిరి పుష్పలత, ఇల్లందుల పద్మ, ఎల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగోసారి ముఖ్యమంత్రి కాబోతున్న చంద్రబాబుకి అభినందనలు

ప్రభాతవార్త- బాలసముద్రం:

తెలుగుదేశం పార్టీ అపూర్వమైన విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయబోతున్న నారాచంద్రబాబు నాయుడికి వరంగల్ పార్లమెంట్ టిడిపి తరుపున గట్టు ప్రసాద్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రజలు అరాచక పాలనకు అంతరం పలుకుతూ, అభివృద్ధి పట్ల స్వేచ్ఛ పట్ల తమ ఆకాంక్షను తెలుపుతూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి అపూర్వమైన విజయాన్ని అందించినందుకు ఆంధ్రప్రజలకు అభినందనలు ధన్యవాదాతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈనాడు జాతీయ స్థాయిలో ఎన్నికల ఫలితాలను చూస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పబోతున్నదని తెలుగుజాతికి మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని అంతా శుభం జరుగబోతుందని తెలుస్తుంది. ఇప్పటికైనా అరాచకాన్ని అహంకారాన్ని అధికార శాశ్వతం అని నమ్మే రాజకీయ నాయకులు ఆ పంతాను వీడి ప్రజాస్వామ్యం విలువలు ప్రజల యొక్క మద్దతు అనేదే వాశ్వతం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, అది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా తేటతెల్లమవుతుందన్నారు. ఆంధ్రాలో తెలుగుదేశం యొక్క విజయ ప్రభావం తెలంగాణలో ఉంటుందని తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీ మళ్లీ పుంజుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో



భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముక్కిరాల జనార్ధన్‌రావు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలుగు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ వరంగల్ కార్యాలయం కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బైరపాక ప్రభాకర్, పార్లమెంట్ సీనియర్ నాయకులు కందుకూరి చంద్రమోహన్, ఉమ్మడి జిల్లా మాజీ అధయక్షులు వెలగందుల రవీందర్‌గుప్తా, తెలుగు యువత అధ్యక్షులు పోతురాజు అనిల్, నీలం పురుషురాములు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

## -న్యాయసేవాధికార సంస్థ చైర్మన్

ప్రభాతవార్త- సుబేదారి:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం వరంగల్ హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.వి.నిర్మలా గీతాంజ, సీహెచ్ రమేష్‌బాబు, అదనపు జిల్లా న్యాయమూర్తి మనీషా శ్రావణ్ ఉన్నామ్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయికుమార్, జే.ఉపేందర్‌రావు, ఇతర న్యాయమూర్తులు, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతంగి రమేష్‌బాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణమును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. మొక్కలను కాపాడుకోవడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకున్నప్పుడే పర్యవరణ కాలుష్యాన్ని కొంతైనా నిర్మూలించుకోగలమన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు అందరం కలిసి నడువాలని కోరారు. అలాగే పర్యావరణ ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన పెంచాలని, ప్రధాన న్యాయమూర్తులు కోరారు. అనంతరం వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి



బి.వి.నిర్మలా గీతాంబ తిమ్మాపూర్ వద్ద గల సెంట్రల్ ప్రిసన్‌ను సంప్రదించి, సెంట్రల్ ప్రిసన్ అవరణంలో చెట్లను నాటి, ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, సెంట్రల్ ప్రిసన్ సూపరిండెంట్ టీ.కళాసాగర్, జైలర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

## సింగరేణి భూనిర్వాసితుల వెహికల్స్ సమ్మె

భూపాలపల్లి (కోల్‌బెల్ట్), జూన్ 5, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సింగరేణి భూ నిర్వాసిత గ్రామాలైన జంగేడు, సెగ్గంపల్లి, కాసింపల్లి గ్రామాలలో సింగరేణిలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల రైతుల కోసం సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ వెహికల్స్ ద్వారా ఉపాధిని కల్పిస్తుంది ప్రస్తుతం సింగరేణి ఇచ్చే ఆర్డర్లలో డ్రైవర్లకు సీఎం సీఎఫ్ కటింగ్ తగ్గించాలని మరియు ప్రస్తుతం నడుస్తున్న వాహనాలకు యూనిట్ రేట్లు పెంచాలని, మూడు సంవత్సరాల ఆర్డర్లో నుడుస్తున్న వాహనాలు ఐదు సంవత్సరాల కాలపరిమితికి పెంచాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అన్ని ఏరియాలలో బుధవారం సింగరేణి భూ నిర్వాసితుల వెహికల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సంఘ అధ్యక్షులు జాడి అశోక్ సింగరేణి యాజమాన్యానిన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జాపత్రి నరేష్, నూనే సంజీవ్, గోనే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.







## బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త-బాలసముద్రం:



బాలసముద్రంలోని హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో టీజీప రాష్ట్ర అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి మొక్కను పార్టీ కార్యాలయంలో నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కూడా మాజీ చైర్మన్ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి మొక్కలు ఎంతో అవసరమని, ఇంటికొక మొక్క నాటి ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కాలుష్యం భారి నుండి కాపాడుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ హరితహారం పేరుతో కొన్ని కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జడ్పి చైర్మన్ డా.సుధీర్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుతల సారంగపాణి, కేశవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చాగంటి రమేష్, రవీందర్, దామోదర్‌రెడ్డి, బోలు రవి, ఖలీల్, శ్రీనివాస్, వెంకన్న, శ్రావణ్తోఓ పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ చేసి వాకర్ ప్రాణాలను కాపాడిన రాజుకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందనల వెల్లువ



ప్రభాతవార్త- సుబేదారి:

ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో రెండు రోజుల క్రితం ఉదయం వాకింగ్ చేస్తూ హార్ట్‌స్ట్రోక్‌కు గురి అయిన వ్యక్తిని గమనించిన మరొక వాకర్ టీఎన్‌జీవోస్ యూనియన్ నాయకుడు పైడిగిద్ద రాజు సిపిఆర్, ప్రథమ చికిత్స చేసి కాపాడటం జరిగింది. అనంతరం అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సమయానికి సిపిఆర్ చేసి వాకర్ ప్రాణాలను కాపాడి రాజును నేడు గ్రౌండ్‌లో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ యూనియన్ కార్యదర్శి బైరి సోమయ్య, ఉపాధ్యక్షుడు రాజేష్‌ఖన్నా, వాకర్స్ సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్, తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## మండుటెండను లెక్క చేయని మా మంచి డాక్టరు

అర్హులైన చిన్నారులకు టీకాలు ఇప్పించాలి

ప్రతి బుధవారం చిన్నారులకు టీకాలు ఇవ్వాలి

చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడాలి

క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలకు టీకాలపై అవగాహన కల్పించిన

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య

**ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :** చిన్నారులకు ప్రతి బుధవారం టీకాలు ఇప్పించి ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. ములుగు మండలంలోని రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి, కొత్తూరు, సర్వాపూర్, సబ్ సెంటర్లతో పాటు రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో దాదాపుగా 15 మంది పిల్లలకు టీకాలు ఇవ్వడం తనిఖీ చేశారు. దీనితో పాటు ప్రతి ఆశా వర్కర్‌కు, ఏఎన్ఎంలకు ముందుగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి డెలివరీ అయి నెలన్నర వరకు తల్లి పిల్లలను చూసుకోవాలసిన బాధ్యత మన ఆరోగ్యశాఖ పైన ఉందని ఆయన తెలిపారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మార్గ మధ్యంలో బావి తీస్తున్న కూలీలు కనపడగా అది ఒంటి గంట సమయంలో ఆగి ఎండ తీవ్రత దాని వల్ల వచ్చే వ్యాధుల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. అలాగే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందించి లీటర్ నీటిలో ఒక ప్యాకెట్ కలిపి త్రాగాల్సిందిగా డా. అప్పయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో డా. శ్రవణ్ కుమార్, స్టాఫ్ నర్స్ మున్ని, ఏఎన్ఎంలు అల్లం సులోచన, అల్లం సుజాతలు మరియు ఆశలు పాల్గొన్నారు.





## ములుగు వార్త

## పెళ్లి రోజునే ప్రపంచ పర్యావరణం దినం

10 మొక్కలు నాటిన ఉపాధ్యాయ దంపతులు

గత కొన్నేళ్లుగా మొక్కలు నాటుతున్న పోషన్న

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం అంటున్న టీచర్



**ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజునే తమ పెళ్లి రోజు కావడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న రాజకుమారి దంపతులు గట్టమ్మ దేవాలయం, ములుగు జిల్లా గ్రంథాలయం ఆవరణలో 10 రకాల మొక్కలు నాటారు. గత కొన్నేళ్లుగా ప్రతి ఏడాది పెళ్లి రోజున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. కాగా 2019 వ సంవత్సరం కరోనా సమయం నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినం రోజు (అదే పెళ్లి రోజు ) కావడంతో 10 రకాల మొక్కలు నాటుతున్నారు. ఈ సందర్భంగా బరిగలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో జరుగుతున్న అవలక్షణాల కారణంగా మనకు ఎదురౌతున్న సమస్యలు తగ్గాలంటే మనం చేయవలసిన ఒకే ఒక్క పని మొక్కలు నాటడం అని అన్నారు. సందర్భం ఏదైనా కావచ్చు మామూలు సమయంలో గాని, పుట్టిన రోజు, పెళ్లి రోజు, పండుగ రోజుల్లో గాని మొక్కలు నాటి పర్యావరణంను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది దూడబోయిన సురేష్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సీఆర్పీఎఫ్ 39

**ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా ఇంచర్లలో సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం సుమారు 1000 మొక్కలు నాటి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేష్ తివారీ, రజిత, డా తారకేశ్వరి, ఎస్ఎంఓతో పాటు యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాలో నిత్య కృషీవలుడు కృష్ణాకర్

విధుల్లో జూనియర్, పనిలో సీనియర్

కరంటు సరఫరాలో అలుపెరుగని అధికారి

అధికారులు, ప్రజల మన్ననలు పొందుతున్న జెఎల్ఎం



**ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :** ఐ లవ్ మై జాబ్ అనే నినాదానికి కేరాఫ్ అడ్రస్‌గా వెంకటాపూర్ సెక్షన్ లక్ష్మీదేవిపేట సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న రాపల్లి కృష్ణాకర్ నిలుస్తున్నారు. విద్యుత్ అధికారులు ఏఈ సురేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ ఇన్స్‌పెక్టర్ సమ్మిరెడ్డి ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటిస్తూ కరంటు సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తిన నేనున్నానంటూ వెంటనే వచ్చి సమస్యను పరిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి. నిబద్ధతతకు నిలువుటద్దంగా నిలిచిన జూనియర్ లైన్ మెన్ రాపల్లి కృష్ణాకర్ పై ఈ వారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం. వివరాలలోకి వెళితే.., భూపాలపల్లి జిల్లా బుద్ధారం గ్రామానికి చెందిన రాపల్లి కృష్ణాకర్ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ సెక్షన్ పరిధిలో గల లక్ష్మీదేవిపేట సబ్‌స్టేషన్ లో 2019 వ సంవత్సరంలో జూనియర్ లైన్ మెన్‌గా విధుల్లో చేరాడు. వెంకటాపూర్ సెక్షన్ పరిధి ఏఈ సురేష్ లైన్ ఇన్స్‌పెక్టర్ సమ్మిరెడ్డిల ఆధ్వర్యంలో తోటి సిబ్బంది సహకారంతో కరంటు సరఫరాలో ఎలాంటి సమస్య ఏర్పడ్డ తక్షణమే పరిష్కరించి



నిరంతరాయంగా కరంటు సరఫరాకు కృషి చేస్తున్నాడు. లక్ష్మీదేవిపేట సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెన్ లేనప్పటికీ జూనియర్ లైన్ మెన్‌గా కృష్ణాకర్ అటు లైన్ మెన్‌గా, ఇటు జూనియర్ లైన్ మెన్‌గా పనులు చేస్తూ అటు అధికారులు, ఇటు ప్రజల మన్ననలు పొందుతున్నారు. విధి నిర్వహణలో ప్రధానంగా నిరంతరం కరంటు సరఫరా ఇవ్వడం, లైన్ లో బ్రేక్ డౌన్, ఇండ్లకు మీటర్ ఫిట్టింగ్, మీటర్ రీడింగ్ తీయడం, కరంటు బిల్లులు వసూలు చేయడంతో పాటు తన పరిధిలో అధికారుల సూచన మేరకు విధులు సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారు.

## ఇసుక లారిలు అధికలోడు, స్పిడుతో నడుపవద్దు

యస్ఐ సురేశ్



**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

బుధవారం ఏటూర్ గ్రామం వద్ద యస్ఐ సురేశ్ వాహనలను తనిఖి నిర్వహించారు. వాహనదారుల రిజిస్ట్రేషన్ పత్రాలను, ఆధార్ కార్డులను పరిశిలించారు. కోత్త వ్యక్తులను పూర్తిగా విచారించి వివరాలు సేకరించారు. ఇసుక లారిలు అధికలోడు స్పిడుతో వెళ్లి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబందనలు పాటించని యెడల చట్టరిత్యా చర్యలు తిసుకుంటామని హెచ్చరించారు.

## అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నుండి ఏటూరునాగారం బస్టాండ్ వరకు ఏటూరునాగారం సౌత్, ఏటూరునాగారం నార్త్ రేంజ్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సౌత్ రేంజర్ అబ్దుల్ రెహ్మాన్, ఏటూరునాగారం నార్త్ రేంజర్ బాలరాజుతో పాటు రెండు రేంజ్‌లకు సంబంధించిన డిప్యూటీఆర్ఓలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, బేస్ క్యాంపు, ఇతర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా చెవిటి మిషన్ల పంపిణీ...



**భూపాలపల్లి రూరల్, జూన్ 5, ప్రభాతవార్త**

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16వ తేదీన ప్రభుత్వ పాఠశాల భూపాలపల్లి నందు జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెవిటి సమస్యలతో బాధపడే నిరుపేద ప్రజలకు ఉచితంగా చెవిటి మిషన్లు పంపిణీ చేస్తున్నామని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు.

## మొక్కలు నాటిన శుభశ్రీ



*కొత్తగూడెం టౌన్, జూన్ 5 - ప్రభాతవార్త:*
పర్యావరణ పరిరక్షణ అందరి బాత్యత అని సఖి సెంటర్ అడ్మిన్ శుభశ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం సఖి కేంద్రంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కాలుష్య రహిత పర్యావరణానికి బాధ్యతగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలను స్పాన్సర్ చేసిన మొక్కల వెంకయ్యకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమణి పాల్గొన్నారు.

## ఏరియాలోని పీవీకేలో మ్యాన్‌రైడింగ్ సిస్టంను ప్రారంభించిన సీఎండీ





*రుద్రంపూర్, జూన్ 5 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్‌లో మ్యాన్‌రైడింగ్ సిస్టంను, జీకేవోసీలోని ఎకో పార్కులను సింగరేణి సీఎండీ బలరాం ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం మ్యాన్‌రైడింగ్‌ను, అనంతరం జీకేవోసీలో ఎకో పార్కును ప్రారంభించి వెస్ట్ డంప్ ఏరియాలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఎండీ బలరాం మాట్లాడుతూ... సింగరేని సంస్థను నష్టాల్లోనికి వెళ్లినప్పుడు మన సింగరరేణి కార్మికులు నష్టాల నుంచి రావడానికి ఎంతగానో కృషి చేశారని, అదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 70 లక్షల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని, సంస్థ అధికారులు, ఉద్యోగులు అంటూ తేడా లేకుండా అందరూ స్నేహపూరితంగా అందరూ మనకు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. రూ.9 కోట్ల



వ్యయంతో మ్యాన్‌రైడింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని జరిగిందని తద్వారా పద్మావతి ఖని మైన్‌కు నిర్దేశించినా ఉత్పత్తి లక్ష్యాన్ని రక్షణతో సాధించాలన్నారు. అనంతరం జీకేవోసీలో ఎకో పార్కును ప్రారంభించడం జరిగింది. అనంతరం బటర్‌ఫ్లై పార్కు, హనీ బీ బర్డ్స్, వ్యూ బుద్ధ ఎ.ాం టో న్ ల న్ ం ప్రారంభించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పా), ఎన్వీకే శ్రీనివాస్, ఏరియా జీఎం శాలెంరాజు, జీఎం (సీపీపీ) రవికుమార్, జీఎం



ఎన్విరాన్‌మెంట్ జేవీఎల్ గణపతి, జీఎం సివిల్ సూర్యనారాయణ, జీఎం రఘురాంరెడ్డి, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ ఎంవీ నరసింహారావు, సీహెచ్ రామకృష్ణ, హనా సుమలత, రవీందర్, శ్రీరమేష్, పాలడుగు శ్రీనివాస్, మురళీ, ఏఐటీయూసీ నుంచి మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం





*లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 - ప్రభాతవార్త:*
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కిన్నెరసాని వన్యమృగ సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో కిన్నెరసాని జింకల పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని ఎఫ్‌డీవో బాబు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్ పాలొనగని మాట్లాడారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురించి వివరించారు. కిన్నెరసాని అభయారణ్యాన్ని ప్లాస్టిక్ రహిత జోన్‌గా చేయాలని కోరారు. అడవుల ఆవశ్యకతను, వన్యప్రాణుల సంరక్షణ గురించి వివరించారు. కిన్నెరసాని అభయారణ్యాన్ని తదుపరి అటవీ ఆక్రమణల నివారణ, అక్రరమ కలప నివారణ, వన్యప్రాణులను అడవుల పునరుద్ధరణ గురించి తగిన చర్యల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కిన్నెరసాని వన్యప్రాణి విభాగం రేంజ్ ఆఫీసర్లు సీహెచ్ శ్రీనివాస్, యానంబైలు రేంజ్ నరసింహారావు, ఆళ్లపల్లి రేంజ్ శ్రీనివాసరెడ్డి, చాతకొండ రేంజ్, జశ్వంత్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం



*చుంచుపల్లి, జూన్ 5 - ప్రభాతవార్త:*
ప్రపంచ పర్యావరకణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూక్యాంప్ పంచాయతీ పరిధిలోని రామాలయం ఎదురుగా ప్రధాన రహదారి డివైడర్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా అద్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహనమద్ ఖాసీం, బాబురావు, జ్యోతిరాణి, జరీనా, సోనా, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కాపా శ్రీనును పరామర్శించిన కొత్వాల



*పాల్వంచ క్రైం, జూన్ 5 - ప్రభాతవార్త:*
ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విజయోత్సవ ర్యాలీ జరిగిన సందర్భంగా ప్రమాదశాత్తు గాయపడిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాపా శ్రీనును ఆస్పత్రిలో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. బుధవారం పాల్వంచలోని అను హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కాపా శ్రీనును ఆయన కలిసి ఆరోగ్య విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్‌నాయకులు పాబోలు నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, ఎస్‌కే చాంద్‌పాషా, శిరసాని రమణ, పెంకి శ్రీను, మాలోత్ కోటి నాయక్, ఎస్‌కే షఫీ, శ్రీలతారెడ్డి, అంజలిరెడ్డిలు పాల్గొన్నారు.





## జిల్లా యువజన క్రీడల అధికారిగా సంజీవరావుకు అదనపు బాధ్యతలు





*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 5 - ప్రభాతవార్త:*
జిల్లా యువజన క్రీడల అధికారిగా జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావుకు అధనపు బాద్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఆయన అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## రఘురాంరెడ్డిని గెలిపించిన ప్రజానీకానికి కృతజ్ఞతలు - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, జూన్ 5 - ప్రభాతవార్త:*
దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్న అన్ని వర్గాల ప్రజలందరి ధన్యవాదాలు అని, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డిని గెలిపించిన ప్రజానీకానికి కృతజ్ఞతలు అని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్తానిక అయ్యప్ప నగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఇటీవల రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని, పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమికి అధికసీట్లలో గెలిపించారని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా రామసహాయం రఘురాంరెడ్డిని సుమారు 4.61 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి రామసహాయంకు 76 వేల మెజార్టీ లభించిందన్నారు. దీంతో ఒక పాల్వంచ మున్సిపాలిటీ, మండల నుంచి 31 వేల పైగా మెజార్టీ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం కన్వీనర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు పాబోలు నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, శిరసాని రమణ, ఎస్‌కే చాంద్‌పాషా, మాలోత్ కోటి నాయక్, యాకిరెడ్డి, రెడ్డిగూడెం రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి : ఎంపీడీవో

*చంద్రుగొండ, జూన్ 5 - ప్రబాతవార్త:*
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఎంపీడీవో బయ్యారపు అశోక్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చెరువు కట్టలపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... రోజురోజుకు పర్యావరణం క్షీణిస్తుందని, పర్యావరణ పరిరక్షించుకొని పక్షంలో భవిష్యత్తులో ఆక్సీజన్ కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రామచంద్రరావు, సెక్రటరీ ఉపేందర్ పాల్గొన్నారు.

# పొలం పనుల్లో అన్నదాతలు బిజీబిజీ

పరకాల-ప్రభాతవార్త:

గత రెండు రోజుల క్రితం వర్షాలు కురవడంతో అన్నదాతలు పొలం పనుల్లో బిజీబిజీ అయ్యారు. ఏప్రిల్, మే నెలలో వేసవి దిక్కులు తయారు చేసుకుని జూన్ మాసంలో వర్షాలు కురవడంతో పత్తి, జొన్నలు విత్తనాలు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. మే నెల 25న రోహిణి కార్తె ప్రవేశించడంతో ఇదే కార్తెలో మొక్కజొన్న, పత్తి పంటలు వేస్తే అధిక దిగుబడి రావడమే కాక తెగుళ్ల అధినంగా శోకవని రైతుల అభిప్రాయం రోహిణి కార్తె మొదట్లోనే వర్షం పడడంతో మండలంలోని ఆయా గ్రామాలలో మొక్కజొన్న, పత్తి విత్తనాలు వేశారు. మరికొందికి అదును లేకపోవడంతో ఆదివారం రాత్రి బలమైన గాలులతో వర్షం కురవడంతో విత్తనాలు వేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. మృగశిర కార్తెలో విత్తనాలు వేస్తే అధిక దిగుబడులు రాక తెగుళ్ల బారిన పడి నష్టపోతామని రోహిణి కార్తెలోనే పంట దిగుబడి రావడమే గాక తెగులు రావడానికి ఆస్కారం ఉండదని అన్నదాతలు అంటున్నారు. మృగశిర కార్తె సమీపిస్తుండడంతో ఇదే కార్తెలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. మరికొంతమంది రైతులు పొలాన్ని



సారవంతం వరి నాట్లు మల్లు పోసుకునేందుకు నారుమళ్లు తయారు చేసుకుంటున్నారు. ఏది ఏమైనా వాతావరణ శాఖ సమాచారం మేరకు ఖరీఫ్ పంటలకు ఈ సంవత్సరం అనువుగా వర్షాలు కురుస్తాయని తెలపడంతో రైతులు మెట్ట పంటలతో పాటు వరి నారుమడులు పోసుకునేందుకు సిద్ధమయ్యారు. అందుకు ప్రభుత్వం విత్తనాల కొరత ఎరువుల కొరత లేకుండా చూడాలని అన్నదాతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# దర్జాగా ఇసుక దందా

మొదటి పేజీ తరువాయి

పెద్దవంగర మండలంలో బొమ్మకల్, వడ్డెకొత్తపల్లి తొర్రూరు మండలంలో మడిపెల్లి, సోమా రపుకుంట తండ, కంఠాయి పాలేం, గుర్తూరు నెల్లికుదురు మండలంలో మేచ రాజుపెల్లి, ఎర్రబెల్లిగూడెం, నెల్లికుదురు, మధనతుర్తి, భగ్యాతండ, మునిగ లవీడు, బ్రాహ్మణకొత్తపల్లి, నర్సింహులపేట మండలంలో జయ పురం, కౌసల్యదేవిపెల్లి చిన్నగూడురు మండలంలో చిన్నగూడురు ఉగ్గంపెల్లి, ఇసంపెల్లి, జయారం, మన్నేగూడం పరివాక గ్రామాలుగా ఉన్నాయి. ఈ పరివాక గ్రామాల ఆకేరువాగు నుండి రాత్రి మొదలుకొని తెల్లారి ఝాము వరకు అక్రమ ఇసుక తరలింపు వాహనాలు అతివేగంతో పాటు బీకర శబ్దంతో గ్రామాల్లో నిద్రలు ఉండటం లేదంటున్న రోడ్డుకు దగ్గరుగా ఉన్న ఇండ్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగ డివిజన్‌లోని కొన్ని మండలాలకు సంబం ధించిన ఇసుకను నియం త్రించాల్సిన పోలీసు అధికారులే రాత్రి 9నుండి ఉదయం 7లోపు అక్రమ ఇసుక రవాణా చేసుకొండి ఆసమయంలో నేతే ఏ సమస్య ఉండదని ఇసుకాసూరులకు ఉతాన్ని ఇస్తూ మాకేం తెలియదు, రైడింగ్‌లు చేస్తున్నాం, పట్టుకుంటున్నామనే రీతిలో ఉత్తుత్తిగా జనంకోసం హడావుడి చేస్తు న్నారని బహిరంగంగా ప్రజలు చర్చించు కుంటున్నారు. కాగ ఇసుక రాకపోకలకు కొంతమంది సిబ్బంది సైతం ఇసుకా సూరులతో టచ్‌లో



ఉంటున్నారని, ఏ సమయంలోనైనే ఇసుక దందాకు అనుకూలంగా ఉంటుందో వారే సూచినలు ఇస్తున్నట్లు వారి సూచనల మేరకే రాత్రిళ్ళు, పగలు ఏసమయంలో అలోచించి దందాను నడిపించుకుంటున్నారని ప్రజలు ప్రధాన కూడల్లలో చర్చించుకుంటున్నారు. డివిజన్‌లోని పలు మండలాల్లో వర్షాకాలం వస్తే ఇసుకదందా నడువదని, ఈలోనే ఇసుకను రాశులుగా పోసుకుని, ఇసుక దొరకని సమయాల్లో విక్రయించుకోవాలని దాన్యం రాశుల్లా ఇసుక రాశులు ఉంటున్నాయని, ఇవన్నీ అధికారులకు తెలిసి నప్పటికి రెవిన్యు, మైనింగ్, పోలీస్ ఏశాఖ అధికారులు కూడ పట్టించు కోకపోవడం దారుణమని మండి పడ్తున్నారు. అధికారులు స్పందించకంటే గ్రామాల్లో ఇసుక దందాలపై ఆందోళన చేపడుతామని మనే పరిస్థితి ప్రజల్లో వినపడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని కోరు కుంటున్నారు.

# క్రీడా ప్రాంగణాలపై సవతితల్లి ప్రేమ

**-అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు**

**-గ్రామీణ యువతలో చైతన్యం నింపని అధికారులు**

**-గ్రామాల్లో పట్టించుకొని పంచాయతీ కార్యదర్శులు**

మరిపెడ, జూన్5, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలోని యువతి యువకులను, మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారిని క్రీడా రంగాలలో నైపుణ్యం పెంపొందించాలని గత రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుచేసి మారుమూల గ్రామపంచాయతీలలో క్రీడాప్రాంగాలను అప్పజెప్పడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు వాటిపై శ్రద్ధ చూపడం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో సరైన వసతులు లేకపోవడంతో అవి అలంకారప్రాయంగా నిలిచిపోయాయి. మండలంలోని 44గ్రామపంచాయతీలలో అనువైన గ్రామాల్లో క్రీడా ప్రాంగాణాల పరిస్థితిల అగమ్య గోచరంగా కనిపిస్తుంది. క్రీడా ప్రాంగాణం బోర్డులు మాత్రమే దర్శనమిచ్చే విధంగా ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. గత ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ దానిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల గ్రామస్థులు, యువతీయువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువత క్రీడలకు




దూరమైపోతున్నారనే ఆవేదన ప్రజల్లో కొట్టుమిట్టాడుతుంది. ఒక్కో క్రీడా ప్రాంగానికి సుమారు రెండున్నర లక్షల రూపాయలు వెచ్చించి నిర్మిస్తే వాటిని చూడాల్సిన పంచాయతీ అధికారులు తమకెమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగాలను గ్రామానికి దగ్గర కాకుండా దూరంగా గుట్టల మీద, బండరాళ్ల మీద ఏర్పాటు చేయడంతో క్రీడాప్రాంగాణాలు నిర్వీర్యమైపోతున్నాయి. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగాణాలు యువతకు అందని ద్రాక్షలాగా మిగిలిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్రీడా ప్రాంగాణాలలో క్రీడాకారులను ప్రోత్స హించాలని గ్రామీణ యువతి, యువకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

పాలకుర్తి, ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో ఎంపీడీఓ రాములు ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్స వం సంద ర్భంగా మొక్కలు నాటే కార్య క్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఏపీవో మంజుల, పిఎస్, టీపీ కుమార్, కార్యదర్శి వెంకటాచారి, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రశాంతంగా సప్లమెంటరీ పరీక్షలు

భూపాలపల్లి, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో బుధవారం పదవ తరగతి సప్లమెంటరీ హిందీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 86 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 72 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించగా మున్సిపల్ శాఖ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించగా, వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యేందుకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం కోసం గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ఖానాపూర్, ప్రభాతవార్త




మండలంలోని పాఖాల అభయారణ్యంలో బుధవారం ప్రపంచ పర్యా వరణ దినోత్స వం, జూన్ 5 సందర్భంగా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య, అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్స న్‌గా పాల్గొన్న పర్యావరణ ప్రేమికుడు, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్ర బోయిన రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు సమా జంలోని ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భూతాపంలోనే పర్యావరణానికి ముప్పు అని తెలియజేశారు. స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన పెంచాలని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1972లో జూన్ 5వ లేదీన ప్రపంచ పర్యావరణ దినోత్స వంగా ప్రకటించింది. అప్పటి నుండి క్రమం తప్పకుండా ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని ప్రతీ సంవత్సరం ఒక థీమ్‌తో నిర్వహిస్తున్నారు అని తెలియజేశారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకరన మాట్లాడుతూ ఈ సంవత్సరం మానవళి కోసం భూమిని పున రుద్దరణ చేయడం, ఏడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకునే శక్తిని పెంపొందించడం అనే లక్ష్యాలతో పర్యావరణ దినోత్స వాన్ని జరుపు కోవాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయం తీసుకుందని తెలియ జేశారు. అడవులు, జల వనరులు తగ్గిపోతున్నాయని, ప్రకృతి కాలుష్యాల బారిన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టి, ప్రజలు మొక్కలు పెంచడం ఒక వ్యాపకంగా అలవర్చుకోవాలని కోరి నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ మెంబర్ నాగేల్లి సారంగం గౌడ్, ఫారెస్ట్ సిబ్బంది, విజ్డమ్ పాఠశాల ఎన్‌సిసి క్యాడెట్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీలు నెరవేర్చేదాకా పోరాడుతాం

**-మాజీ ఎంపి మాలోతు కవిత**

మహబూబాబాద్, ప్రభాతవార్త

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్ని కల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెర వేర్చేదాకా పోరా డుతూనే ఉంటా మని మహబూ బాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత అన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి అనంతరం బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ గెలిస్తే పొంగిపోమని, ఓడిపోతే కృంగి పోమన్నారు. రాజకీయాలన్నాక గెలుపోటములు సహజం అన్నారు. ఇక నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానన్నారు. పార్లమెంట్ పరిధిలో నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానన్నారు. ఈ సమావేశంలో జెడ్పిచైర్‌పర్సన్ అంగోతు బిందు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిలోని ప్రాణులను రక్షించాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిలోని ప్రాణులను రక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయసేవా ధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత తగ్గి చల్లదనం ఏర్పడు తుందని, అలాగే ఆక్సిజన్ పెరగడం వలన ఆరోగ్యవంతులు అవుతా రన్నారు. ప్రకృతిలో ఏర్పడిన గాలికాలుష్యం తగ్గుతుందని, కాలుష్యరహిత ఆక్సిజన్ పీల్చుకోవడం ద్వారా వృద్ధాప్యం త్వరగా రాదని తెలిపారు. చెట్లు నాటేవారు ఎక్కువగా పండ్ల మొక్కలను నాటడం వలన ఆ చెట్లపై ఆధారపడిన పక్షులు, చిన్నచిన్న జంతువులు బ్రతుకుతాయని, దీంతో



ప్రకృతిలో కొన్ని ప్రాణులను రక్షించిన వారము అవుతామని సూచించారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కె.సందీప్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.చంద్ర ఋషి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ డి.వెంకట్రామ్ నర్సయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో నేల పునరుద్దరించడం, ఏడారీకరణను నిరోదించడం, కరువుని తట్టుకోవడం అనే అంశంతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు భూమి, నీరు, గాలి పర్యావరణ వ్యవస్థాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, ముఖ్యంగా ఒక సారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ వలన భూమిలోని నీరు రేకుండా అడ్డు తగులుతున్నాయని దీని వల్ల భూమి నిస్సారం అవుతుందని దీనిని మనం కట్టడి చెయ్యాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్లాస్టిక్‌ను వాడకుండా చర్యలు తీసుకున్నారని అలాగే హనుమకొండ కలెక్టర్ సముదాయంలో ప్లాస్టిక్ నీళ్ల బాటిల్‌లను ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో కాలుష్య నియంత్రణ



మండలి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. గత పది సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రభుత్వం చెట్లు పెంచే కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనమందరం జిల్లాలో గ్రీనరీని వృద్ధి చేయడానికి కృషి చేయాలని అన్నారు. సమావేశం పాల్గొన్న విద్యార్థులు, ఇతరులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో లావణ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన పాత భవనాలను గుర్తించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా 66 డివిజన్‌లో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న పాత భవనాలను వెంటనే గుర్తించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వ హించే ందుకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో గతంలో పాత భవనాలు కూలి అమా యకుల ప్రాణాలు బలిగొన్న సంఘటనలు పునరావృతం కాకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో శిథిలావస్థకు చేరుకున్న ఏండ్లనాటి పాత భవనాలు కూలి ప్రాణ, ఆస్తినష్టం సంభవించే అవకాశం ఉన్నందునముందస్తుగా చర్యలు చేపట్టి నోటీసులు అందజేయాలని సూచించారు. ప్రమాదాన్ని సూచించేలా స్టిక్కర్లు అంటించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని పాత భవనాలు గుర్తించి నోటీసులు అందజేశారో సమగ్ర సమా చారాన్ని అందజేయాలని కమిషనర్ ఆదేశించారు. నగర వ్యాప్తంగా ఉన్న



అపార్టుమెంట్ వాసులు జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు సెల్లార్‌లో విద్యుత్ మీటర్లు కరెంట్ సంబంధిత ఉపకరణాల ఉండకుండా చూసు కోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా నగర వ్యాప్తంగా 178 చెరువులు గుర్తించాడం జరిగిందని, ఇరిగేషన్ వారి సహకారంతో హద్దులు గుర్తించాలని, 6 చెరువులకు సంబం ధించిన అంశాలు కోర్టు కేసుల్లో ఉన్నందున అందుకు సంబంధించిన సమా చారంతో అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఎలాంటి హద్దు సమస్యలు లేని చెరువు గట్టు పరిసర ప్రాంతాలు శానిటేషన్ వారి సహకారంతో శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిటి ప్లానర్ బి.వెంకన్న, డిసిపి ప్రకాశ్ రెడ్డి, ఎపిసిలు శ్రీనివాస రెడ్డి, ఖలీల్, శ్రీనివాస్, టిపిఎస్‌లు ఎండి.బషీర్, సుష్మ, పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్-I ప్రిలిమ్స్ పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

### -పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం

*హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*

ఈనెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను అధికారులు పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అభ్యర్థులు భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వ కుండా జాగ్రత్తగా వ్యవ హరించాలని పేర్కొన్నారు. సూప రిండెంట్లు, అబ్జర్వర్లు టీజీ పీఎస్సీ నిబంధనలపై



సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, అతి జాగ్రత్తగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. నిబంధనలను కచ్చితంగా పాటిం చాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చంద్రమౌళి, పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.




# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

*దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త*



మానవ మనుగడ కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని ఎంపిడివో అరుందతి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసి గ్రామ పురవీదుల గుండా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్‌లో సంక్లిష్ట కేసులను పరిష్కరించుకోవాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

*జనగామ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :*



జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ మొత్తంలో సంక్లిష్ట కేసులను పరి ష్కారం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ తెలియచేశారు. బుధవారం జనగామ జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ఈనెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను పురస్కరించుకుని సమావేశం నిర్వ హించారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ మొత్తంలో సంక్లిష్ట కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప, అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.చంద్ర ఋషి, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన ఎంపీ కావ్య

### శుభాకాంక్షలు తెలిపిన రేవంత్‌రెడ్డి

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వరంగల్ ఎంపీగా విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ అందించిన కావ్యను ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, యశస్వినిరెడ్డి, కేఆర్ నాగరాజు, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, నాయకులు దొమ్మటి సాంబయ్య, ఝాన్సి రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు ఉన్నారు.



# టీఎస్ ఐసెట్ ప్రశాంతంగా ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :**

2024-25 విద్యాసంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలు పొందడానికి నిర్వహించు టీజీ ఐసెట్-2024 ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం మొదటి సెషన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 115పరీక్షా కేంద్రాల్లో మొత్తం 28,931మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 25,982మంది హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 116పరీక్షా కేంద్రాల్లో మొత్తం 28,969మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 26,298మంది హాజరైనట్లు, ఈనెల 6వ తేదీ ఉదయం సెషన్‌తోప్రవేశ పరీక్ష పూర్తవుతుందని ఆయన తెలిపారు. వరంగల్ రీజియన్‌లోని వరంగల్, నర్సంపేటలోని 8సెంటర్‌లలో ఐదవ తేదీ ఉదయం మొదటి సెషన్‌లో మొత్తం 1554విద్యార్థులు నమోదు చేసుకోగా 1446హాజరైనట్లు, అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్‌లో మొత్తం 1554విద్యార్థులు నమోదు చేసుకోగా 1462మంది హాజరైనట్లు ఆయన తెలిపారు.



# కార్పోరేట్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశానికి ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కార్పోరేట్ కళాశాలలో విద్యనభ్యసించేందుకు ఎంపికైన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఉత్తర్వులు జారీచేసినట్లు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి తెలియచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని కార్పోరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ ద్వారా ప్రవేశం పొందుటకు ప్రభుత్వ పాఠశాలలో చదివి, 10వ తరగతిలో 7.0జీపీఏ ఆపై ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగులకు సీజీజీ ఆన్‌లైన్ ఆటోమెటిక్ సిస్టమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ కార్పోరేట్ కళాశాలల అలాట్మెంట్ ఆర్డర్స్‌ను ఎంపికైన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు అందచేశారని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన శాఖ అధికారి బి.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ట్స్ కాలేజీ ఎన్‌సీసీ ఆర్మీ క్యాడెట్స్ ర్యాలీ

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ క్యాడెట్స్ పదవ తెలంగాణ బెటాలియన్ తరపున యుఎన్ఈపీ పిలుపు మేరకు టైడ్ టర్నర్స్ ప్లాస్టిక్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ర్యాలీ రూపంలో నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ నుంచి అదాలత్ అక్కడినుంచి కళాశాలకు ర్యాలీగా ఎన్‌సీసీ క్యాడెట్స్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు గురించి స్లోగన్స్ రూపంలో నినాదించుకుంటూ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి శాడ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాబోయే తరాలకు మనం ఇప్పుడు అనుభవించే ప్రకృతి పరిసరాలను అందించాలంటే వాటిని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, భావితరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ హానికారి అయిన ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించినప్పుడే మనం భూమిని పర్యావరణాన్ని రక్షించిన వారం అవుతామని, అందుకే సమాజంలో అవగాహన కల్పించడం కోసం ఎన్‌సీసీ క్యాడెట్స్ పదవ తెలంగాణ బెటాలియన్ తరుపున ర్యాలీ తీయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నాగయ్య, ఇతర ఉపాధ్యాయులు పీఐ భాష ఎన్‌సీసీ పదవ బెటాలియన్ క్యాడెట్ ఎస్‌యుఓ రాజ్‌కుమార్, భావన, ప్రవీణ్; నితిన్, కిరణ్, అనూష, స్రవంతి, బాబా, వినీత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.




# వడదెబ్బపై అవగాహన



**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

కొత్తపల్లి గ్రామంలో వడదెబ్బకు వంగర డాక్టర్ రెహమాన్ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బుధవారం వైద్యాధికారి రెహమాన్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరుగుతున్నందున శరీర ఉష్ణోగ్రత పెరిగి తలనొప్పి నీటి శాతం కోల్పోవడం వలన మూత్రం పసుపు రంగులో మంటా రావడం పాక్షిక అపస్మారక స్థితిలో వెళ్లి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తి వెంటనే నీడ ప్రదేశానికి వెళ్లాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ కల్పన ద్రావణాన్ని తదించాలని అన్నారు. అన్ని సబ్ సెంటర్‌లో ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తారని అన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులను జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్.దినేష్ కేర్ స్వామి, ఏఎన్ఎంలు స్వరూప పద్మ, విజయ శోభతో పాటు ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి : ఎంపీడీవో అశోక్

*చుంచుపల్లి, జూన్ 5 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండలంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అందరూ విరివిగా చెట్లను నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఎంపీడీవో వాసిరెడ్డి అశోక్ అన్నారు. పెనగడప పంచాయతీలోని మూలుగూడెం హ్యాబిటేషన్‌లో చెరువు, కుంటల కట్లపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ నెల 12వ తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించి చకనకటి ఆక్సిజన్ విడుదల అవుతుందని, ఆస్వాదించడానికి అందరూ తోడ్పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ ప్రత్యేకాధికారి వసంత, ఏపీవో రఘుపతి, పంచాయతీ కార్యదర్శులు చెన్నకేశవ, ఎంఎల్‌హెచ్ రఘు, హనుమంతు, డీఆర్‌డీవో నుంచి రాజారత్నం, వీరన్న, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



**పాలకుర్తి, జూన్ 5 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీసోమేశ్వర స్వామివారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# చామలకు శుభాకాంక్షలు తెలిపిన గుడివంశీధర్‌రెడ్డి



**లింగాలఘణపురం, జూన్ 5 ప్రభాతవార్త :**

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రెండులక్షలకు పైగా మెజార్టీ సాధించడంపట్ల లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. బుధవారం చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితోపాటు జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌నేత వంశీకృష్ణతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు అందించినట్లు తెలియచేశారు.

# నీట్-2024 ఫలితాలలో శివాని విశ్వరూపం

**హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

నీట్-2024 ఎంట్రన్స్ ఫలితాలలో హనుమాకొండ శివాని కాలేజీ అత్యధిక మార్కులతో ప్రభంజనం సృష్టించారని శివాని విద్యాసంస్థల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి అన్నారు. నీట్ 2024 ఫలితాలు సందర్భంగా హన్మకొండ భీమారంలోని కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీట్ ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించాలని సాత్విక 611, సాయి ప్రియ 535, భవాని 529, ప్రదీప్ 487, కార్తీక్ 483, సాద్విక 481, ఇంకా 20 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి మెడికల్ సీటు సాధించడానికి మార్గం సుగమనం చేసుకున్నారని ఆనందం వ్యక్తంచ ఏశారు. ఇంతటి వంఇజయాన్ని సాధించిన కళాశాల అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

సమాజంలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత అన్నారు. బుధవారం భారతీయ మహిళా సమైక్య 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని నర్సంపేట సిపిఐ కాలనీలో జెండా ఎగురవేసి నర్సంపేట మండల అధ్యక్షురాలు చెట్టు మమత అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ దేశంలో 1954లో ఏర్పడిన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాటి నుండి నేటి వరకు మహిళా హక్కుల కోసం మహిళా అభివృద్ధి కోసం మహిళలపై జరుగుతున్న దాడులపైన చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించా లని అనేక పోరాటాలు చేసిన చరిత్ర మహిళా సమాఖ్యదని మహిళ లపై రోజు రోజుకు అత్యాచారాలు దాడులు పెరిగిపోతున్న పాలకవర్గాలు సరైన చర్యలు తీసుకోక పోగా చట్టాలను సక్రమంగా అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మహిళలపైన లైంగిక దాడులు జరుగు తున్నాయని చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహిళలను రాజకీయాల్లో పూర్తి విశ్వాసంతో పనిచేసే విధంగా అవకాశాలు కల్పించాలని బ్రిజ్‌భూషన్ లాంటి బిజెపి ఎంపి క్రీడాకారులపైన లైంగిక వేధింపులకు పాల్పడితే క్రీడా కారులు బయటికి వచ్చి బాహాటంగా చెప్పినా కూడా బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ఉత్తరప్రదేశ్‌లో ఒక మహిళపైన అత్యంత దారు ణంగా నలుగురు వ్యక్తులు రేప్ చేసి ఆమె చావుకు కారణమైన వారిని జైల్లో




పెడితే వారికి బిజెపి నాయకులు బేలు ఇప్పించి బయటకు తీసుకొచ్చిన డప్పుసప్పుళ్లతో ఊరేగింపు చేసుకుంటూ వారికి అండగా ఉన్నారని మణిపూర్ లో ఒక మహిళను బట్టలు విప్పి బహిరంగంగా వాడల్లో తిప్పుతూ ఊరేగిస్తూ మహిళలను భయభ్రాంతలకు గురి చేస్తూ హెచ్చరికలు చేస్తూ బిజెపి నాయ కులు ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు గిరిజన దళిత మహిళలపైన అత్యా చారాలు చేస్తున్న పాలక బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అలాంటి వారికే ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పి మహిళ లకు రక్షణ కల్పించాలని ఆమె ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో శ్రీకళ వడ్లకొండ యశోద, హంస మంజుల, గుంటి ఉపేంద్ర, స్వరూప, అమూల్య, దివ్య, ప్రమీల, పద్మ, సరిత, పర్వీన్ పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి



నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని పోడు సాగుదారులందరికి పట్టాలివ్వాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు అన్నారు. బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం నర్సంపేట డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోటే రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని చెప్పి ఆచరించలేకపోయింది. పగా ఆగస్టు 15 లోపు అమలు చేస్తామని ప్రకటించింది,కానీ ఇప్పటికే రైతులు అప్పుల బారిన పడి బ్యాంకులిచ్చిన రుణాలను వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంట నష్టపోతే వారికి 2005 యాజమాన్య హక్కు చట్టం ప్రకారం నష్టపరిహారం అందాల్సుండగా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఇప్పటికైనా పూర్తి నష్టపరిహారం అందించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అలాగే పంటల భీమా పథకంను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు.ఇందులో గత మోడీ ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలను తెప్పించి వారికి లాభాలు చిందే విధంగా విధానాలు తయారు చేసిందని ఇకముందు అలా జరగకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.ఈ సమావేశంలో సంఘ డివిజన్ కార్యదర్శి జుక్కుల తిరుపతి, సభ్యులు గుగులోతు భద్రాజీ, మల్లయ్య, వీరారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాస సేవలు మరువలేనివి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

బాల వికాస సంస్థ చేస్తున్న సేవలు మరువ లేనివని జల వికాస సంస్థ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, బాల వికాస ప్రతినిధి సంపత్ అన్నారు.మండలంలోని రామవరం గ్రామంలో బాల వికాస వాటర్ ప్లాంట్ మహాసభ సభ బుధవారం ప్లాంట్ అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్ జినుకల రజని కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో గ్రామాల్లో బాల వికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుందని అన్నారు.అనంతరం ప్లాంట్ అధ్యక్షులు జినుకల రజని కుమార్ మాట్లాడుతూ 7-1-2022లో జినుకల భూలక్ష్మి-నర్సయ్య జ్ఞాపకార్థం జినుకల మొగిలి-కోమల దంపతుల ఆధ్వర్యంలో గది నిర్మించి ఇవ్వగా,బాల వికాస సంఘీక సేవా సంస్థ ఆర్థిక సహాయంతో వాటర్ ప్లాంట్‌ను 162 మంది సభ్యులతో ప్రారంభించుకున్నామని తెలిపారు.5 రూపాయలకే 20లీటర్ల మంచినీటిని అందిస్తున్నామని తెలిపారు.మన గ్రామంలో ప్లాంటు ఏర్పాటు చేసుకోక ముందు తాగునీటి కోసం లక్నేపల్లి గ్రామానికి వెళ్లేవాళ్లమని వర్షానికి,ఎండకు,చలికి ఇబ్బందులకు గురయ్యే వాళ్లమని తెలిపారు.మన గ్రామంలో ప్లాంటు ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.మన గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించి బాల వికాస సంస్థ ప్లాంటును ఏర్పాటు చేసినందుకు రుణపడి ఉన్నామని అందుకు గది ఏర్పాటు చేసిన బండకాకి మొగిలికి అభినందనలు తెలిపారు.అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జినుకల నర్సింహారాములు, ఉపాధ్యక్షులుగా జినుకల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా జినుకల రజని కుమార్, సహాయ కార్యదర్శిగా జినుకల అశోక్, కమిటీ సభ్యులుగా జినుకల రాంబాబు, జినుకల విజేందర్, దండు రమాదేవి, కొడారి ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## అక్కల్‌చెడలో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త** మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బలరామ్‌నాయక్ మహబూబాబాద్ ఎంపిగా అధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి 402 ఓట్లు రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తూటి పావని రమేష్, బానోతు వీరన్ననాయక్, బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, లావుడ్య వెంకన్న, బోనగిరి స్వామి, వీరన్న, కర్ణాకర్‌రెడ్డి, చందర్, రవి, స్వామి, అశోక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






## ఆటా సభలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

ఈ నెల 7,8, 9 తేదీలలో అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఆటా మహా సభలకు ముఖ్య అతిథులుగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరు కానున్నారు

## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం

**నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుందని నర్సంపేట ఎక్సైజ్ సీఐ ఆర్.నరేష్ రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ నాగేందర్ రావు ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించ బడుతుందన్నారు.కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుంది అని ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తెలిపారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త



అభివృద్ధి నిర్మాణం విషయంలో నాణ్యత పాటించాలి మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.బాలకృష్ణ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించేందుకు బుధవారం జల్లి, శంకరంతండా, లింగగిరి, బీసీకాలనీ, తోపనగడ్డతండా, నాయక బోడు కాలనీ, చంద్రుతండా, ఎస్సీకాలనీ, జీడిగడ్డతండా గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి పనులు పూర్తయ్యేలా చూడా లన్నారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. కాగా పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతంటూ బాపునగర్‌లో అధికారులు, గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గోవిందరావు, నోడల్ ఆఫీసర్, సరళ, సీఈఓ రాజశేఖర్, ఏఈ నరేష్, ప్రధానోపాధ్యాయులు కట్టస్వామి, మహేందర్, భాస్కర్, శౌరిలు, పంచాయతీ కార్యదర్శులు మాలతి, శ్రీనాథ్, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

**చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 3న వరంగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టెవాడలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, వరంగల్ జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన డ్రాయింగ్(చిత్రలేఖనం) పోటీలో చెన్నారావుపేట మండలం జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి పదవ తరగతి విద్యార్థి సిహెచ్ సిద్ధార్థ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి గెలు పొందాడు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు గజవెల్లి సుందర్‌గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన సన్మాన సభలో విద్యార్థి సిద్ధార్థను, గైడ్ టీచర్ సుందర్‌కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సిద్ధార్థను అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలి

నర్సంపేట, జూన్ 5,ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజ్ డమ్ హైస్కూల్ 10(టి)బెటాలియన్, ఎన్‌సిసి విద్యార్థులచే అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో పాఖాల అభయారణ్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజ్‌డమ్ ఎన్సిసి విద్యార్థులు పాఖాల చెరువు కట్టపై ఉన్న ప్లాస్టిక్ మరియు వ్యర్థాలను శుభ్రపరచడంతో పాటు,పునీత్ సాగర్ అభియాన్‌లో భాగంగా చెరువులోని వ్యర్థాలను సైతం తొలగించడమే గాక అటవీ శాఖ వారి ఆధ్వర్యం లో అభయారణ్యంలో మొక్కలను సైతం నాటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అటవీ శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మనమంతా తోడ్పాటునందించాలని, పర్యావరణాన్ని కాపాడకపోతే పక్షులు అంతరించిపోయే ప్రమాదముందని, తద్వారా మానవ మనుగడ కష్ట సాధ్యమని వారు పేర్కొన్నారు.మనం పర్యావరణాన్ని కాపాడితే అది మనలను కాపాడుతుందని,పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్‌డమ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు హారిక, అరుణ, సుకన్య, సుహాసిని, అనుప, భారతి, సుష్మ, యాస్మిన్, అస్రా బేగం, స్వచ్ఛంధ సేవా




సంస్థ ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, రాజశేఖర్, నాగెల్లి సారంగం, అటవీ శాఖ ఉద్యోగులు, మున్సిపల్ శాఖ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా చేయాలి

దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలని పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. మండలం కేంద్రం, కేశవపురం, బంధంపల్లి, లక్ష్మీపురం, స్వామిరావుపల్లి, తొగరురామయ్యపల్లి, ముద్దునూరు, బెజ్జంకిపల్లి, గుడ్డేల్గులపల్లి గ్రామాల్లో అమ్మ ఆదర్శ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణ పనులు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను, మూత్రశాలలను, వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి, బైగాని శ్యామ్‌సుందర్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ బోనాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త



పెద్దమ్మతల్లి బోనాలను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు జరిపి ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని మేపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో జరుపుతున్న ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి బోనాల దశాబ్ది వేడుకల పండగకి మెపా హాజరై ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పులి దేవేందర్ మాట్లాడుతూ పెద్దమ్మ బోనాలను రాష్ట్రంలో ఒకే రోజున ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని అలాగే ఈ పెద్దమ బోనాల పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు జరపడానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. అనంతరం పెద్దమ్మతల్లి ఆశీర్వాదం తీసుకొని ముదిరాజ్‌లను రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా దీవెనలను ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనిషి కాట కుమారస్వామి, గ్రామ మత్స్య శాఖ అధ్యక్షులు యాట సుధాకర్, చెట్టబోయిన శ్రీను, మెపా రాష్ట్ర నాయకులు చెట్టబోయిన శ్రీనివాస్, దొంతరబోయిన నాగేష్, రొద్ద కుమారస్వామి, బాషబోయిన రాజు, దొంతరబోయిన అశోక్, బోల్ల రాంబాబు, బోనగిరి శరత్, వాకిటి ప్రదీప్, కుల పెద్దలు, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

# మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి, చాపలబండ గ్రామాల్లో బుధవారం వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ కోసం మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి ఒక్కరికి మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. అనంతరం ఎన్ని రకాల మొక్కలను పెంచుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ అరుంధతి, పంచాయతీ కార్యదర్శి సైనాల రాజు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ ఐసెట్ ప్రశాంతంగా ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :

2024-25 విద్యాసంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలు పొందడానికి నిర్వహించు టీజీ ఐసెట్-2024 ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం మొదటి సెషన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 115పరీక్షా కేంద్రాల్లో మొత్తం 28,931మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 25,982మంది హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 116పరీక్షా కేంద్రాల్లో మొత్తం 28,969మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 26,298మంది హాజరైనట్లు, ఈనెల 6వ తేదీ ఉదయం సెషన్‌తోప్రవేశ పరీక్ష పూర్తవుతుందని ఆయన తెలిపారు. వరంగల్ రీజియన్‌లోని వరంగల్, నర్సంపేటలోని 8సెంటర్‌లలో ఐదవ తేదీ ఉదయం మొదటి సెషన్‌లో మొత్తం 1554విద్యార్థులు నమోదు చేసుకోగా 1446హాజరైనట్లు, అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్‌లో మొత్తం 1554విద్యార్థులు నమోదు చేసుకోగా 1462మంది హాజరైనట్లు ఆయన తెలిపారు.



# దాడి చేసిన పలువురిపై కేసు నమోదు

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త

భూమి విషయంలో గొడవపడి దాడిచేసిన ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసిన ఘటన చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తోపనగడ్డ తండాకు చెందిన బానోతు ఈర్య, నంద్యల మధ్య గత కొంత కాలంగా భూతగాదాలు జరుగుచున్నవి, ఈ క్రమంలోనే ఈ ఎల 3వ తేదిన రాత్రి నంద్య అతని బందువులతో కలిసి ఈర్య ఇంటిపై దాడి చేసి ఈర్య భార్య మంగమ్మను కర్రలతో కొట్టి గాయపరిచారు. బాధితుడు ఈర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్య, శ్రీనివాస్, నర్సింహా, మంగమ్మ, రాజేష్‌లపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# కార్పోరేట్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశానికి ఉత్తర్వులు జారీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కార్పోరేట్ కళాశాలలో విద్యనభ్యసించేందుకు ఎంపికైన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఉత్తర్వులు జారీచేసినట్లు షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి తెలియచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని కార్పోరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధిశాఖ ద్వారా ప్రవేశం పొందుటకు ప్రభుత్వ పాఠశాలలో చదివి, 10వ తరగతిలో 7.0జీపీఏ ఆపై ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగులకు సీజీజీ ఆన్‌లైన్ ఆటోమెటిక్ సిస్టమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ కార్పోరేట్ కళాశాలల అలాట్మెంట్ ఆర్డర్స్‌ను ఎంపికైన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు అందచేశారని షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన శాఖ అధికారి బి.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





# భువనగిరి ఎంపీని కలిసిన బీబీనగర్ నేతలు

బీబీనగర్, జూన్ 5 ప్రభాతవార్త

భువనగిరి నియోజకవర్గం నుంచి 2.22 లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించిన ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బుధవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, నారగోని మహేష్‌గౌడ్, పింగల్ అన్న సేవాదళ్ టీం కాసుల రఘునందన్‌గౌడ్, ఎండి.మోయిన్, తుమ్మల నర్సింహారెడ్డి, కాసుల అజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యం



జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్

మహబూబాబాద్, జూన్ 5, ప్రభాతవార్త

ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కోర్టులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మానవులు తమ స్వార్థం కోసం ప్రకృతి ప్రసాదించిన అడవులను నరికి వ్యవసాయాన్ని చేయడం వలన పర్యావరణ సమతూల్యత దెబ్బతినడం పర్యవసానంగా ప్రకృతి దెబ్బతి నుండి లభించే స్వచ్ఛమైన గాలి, నీరు, పండ్లు, మూలికలు వంటివి భావితరాలకు అందకుండా పోతున్నాయని అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా హడావిడిగా మొక్కలు నాటి వాటిని వదిలేస్తున్నారని వాటిని సంరక్షణ బాద్యత కూడా ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్స్‌తో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జిలు తిరుపతి, మౌనిక, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, క్రాంతికుమార్, అమరేందర్, అనిల్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలి

*కొత్తగూడెం, జూన్ 5 - ప్రభాతవార్త:*
పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని, ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం పర్యావరణ ఇంజనీర్ బి.రవీందర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గ్రీన్ ర్యాలీని నిర్వహించారు.



పోస్టాఫీస్ సెంటర్ నుంచి క్యాప్ విడుదల చేసిన ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్తగూడెం క్లబ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నేల పునరుద్దరణ, ఎడారీకరణ, కరువును



తట్టుకోవడం అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ప్రజలు, పరిశ్రమలు తమ దైనందిత జీవితంలో తీసుకోవాల్సిన పర్యావరణ హితమైన చర్యల గురించి వివరించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి వాటికి బదులు నార లేదా గుడ్డ సంచులను వాడాలని అన్నారు. సింగరేణి హైస్కూల్ హెచ్‌ఎం జీఎం ప్రభాకర్‌రావు మాట్లాడుతూ... పర్యావరణ హితమైన చర్యల గురించి ఆర్‌ఆర్‌ఆర్ ప్రాముఖ్యతను వివరించారు. రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి బీవీ రావు మాట్లాడుతూ...ఈ సంవత్సరం ప్రకటించిన అంశం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ హితమైన చర్యలు గురించి ఉపాధ్యాయులు, పిల్లలు మాట్లాడారు. ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీర్ రవీందర్ నార



సంచులను విడుదల చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం సహాయ పర్యావరణ ఇంజనీర్ వెంకటేష్, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త లింగయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా ప్రధాన న్యాయమూరినత పాటిల్ వసంత్ పిలుపునిచ్చారు. జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, మెజిస్ట్రేట్‌లు, పీపీలు, పోలీస్ అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ... గాలి, నీరు, భూమిని కలుషితం కాకుండా అన్ని రకాల కాలుష్య నివారణకు మొక్కలను నాటి సంరక్షించడమే సరైన మార్గం అని అన్నారు. వాతావరణ సమతుల్యతకు, పర్యావరణ



పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలని అన్నారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా కోర్టు నుంచి పోస్టాఫీస్ వరకు చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రామారావు, సాయిశ్రీ, శివ నాయక్, బార్ అద్యక్షుడు లక్కినేని



సత్యనారాయణ, ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, పీపీలు రాధాకృష్ణమూర్తి, లక్ష్మీ, లావణ్య, డీఎస్పీ రెహమాన్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, సీఐలు కరుణాకర్, శివప్రసాద్, డిప్యూటీ రేంజర్ వెంకటేశ్వర్లు, సత్రాజ్ ఆలీ, ఎఫ్ఆర్‌వో సురేష్, మెండు రాజమల్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పర్యావరణ దినోత్సవం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:*
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్, ఈశ్రీ ఫౌండేషన్, ఐటీపీ వావ్ ఆధ్వర్యంలో సింగరేని పాఠశాలలో మునర్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ఈశ్రీ ఫౌండేషన్, వావ్ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అధిక మొక్కలు పొడి చెత్త సేకరించి డీఆర్‌సీసీ కేంద్రం ద్వారా రీ సైక్లింగ్‌కు అందిస్తూ వాతావరణ పరిరక్షణలో ప్రధాన పాత్రను పోషిస్తున్న వారికి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి చేతుల మీదుగా వారికి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, వీరభద్రాచారీ, సిబ్బంది పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## నేటి నుండి బడిబాట కార్యక్రమం

మహబూబాబాద్, జూన్ 5, ప్రభాతవార్త

నేటి నుండి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మొదటిరోజు వివోలతో, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులతో పుర ప్రముఖులతో విద్యా అభిమానులతో అంగన్వాడి టీచర్ల మీటింగ్ కండక్ట్‌చేసి బడిఈడు పిల్లలను బడిలో చేర్పిస్తామని ప్రజతిజ్ఞ చేయించాలన్నారు. ఇంటింటా తిరిగి విద్యార్థుల వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేలా కృషిచేయాలన్నారు.

## గ్రూప్-I ప్రిలిమినరి పరీక్షకు బయెమోట్రిక్ శిక్షణ



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్ 5, ప్రభాతవార్త

జూన్ 9న నిర్వహించే టిజిపిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షకు బుధవారం పట్టణంలోని ఎన్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు బయెమోట్రిక్ ఇన్విజిలెటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 12సెంటర్లకు సంబందించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, 34మంది బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు హాజరయ్యారు. రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పిపిటి ద్వారా సీటింగ్ ప్లాన్, విధులు, టైమింగ్ వివరాలను తెలిపారు. అడిషనల్ ఎస్పి చెన్నయ్య బయెమెట్రిక్ ప్రాముఖ్యత, హాజరు ఏవిధంగా తీసుకోవాలి తదితర వివరాలను అధికారులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బయెమెట్రిక్ అధికారులు సి.ఐ సత్యనారాయణ, ఎస్సై దిలీప్‌లు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో పర్యావరణ దినోత్సవం




*పాల్వంచ, జూన్ 5 - ప్రభాతవార్త:*
పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల ఎంసీఆర్ హాల్‌లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా సభను సీఈ ఎం. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈఈసివిల్ సుధాకర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన పాల్గొని నేల పునరుద్దరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోవడం అనే అంశంపై అవగాహన కల్పించారు. కాలుష్యం తప్పని ఈ పరిస్థితుల్లో విరివిగా మొక్కలను పెంచి వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, స్లోగన్స్, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సీఈతో పాటు ఎస్‌ఈలు జీవీ ధర్మారావు, కృష్ణ, బి.మోక్షవీర్, డీవైసీసీఏ రామారావు, ఇంచార్జి శ్రీనివాస్, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ రత్నారావు, వెల్ఫేర్ ఏడీఈ రాధాకృష్ణలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్



భూపాలపల్లి రూరల్, జూన్ 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు మరియు ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను నియంత్రించాలని అనుమతి లేని కాలేజీల జాబితాను విడుదల చేయాలని ఇంటర్ మార్గదర్శక నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యాధికారి నోడల్ ఆఫీసర్ కు బుధవారం ఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, నాయకులు అరవింద్ సిద్ధు లావణ్య వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## భీష్మనగర్ లో కుక్కల స్వైర విహారం...

### కుక్క కాటుతో బాలుడికి తీవ్ర గాయాలు...



చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని జడల్ పేట గ్రామ శివారు భీష్మనగర్ లో కుక్కలు స్వైర విహారం చేస్తూ కనిపించిన వ్యక్తులను కాటు వేస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం గ్రామానికి చెందిన పిట్టల స్వరూప సంపత్ దంపతుల కుమారుడు శివ (3) అనే బాలుడిని తీవ్రంగా గాయపరిచాయి. దీంతో బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. అత్యవసర చికిత్స కోసం ఎంజీఎంకు తరలించినట్లు తెలిసింది. గ్రామంలో సంచరిస్తున్న పిచ్చి కుక్కల బారి నుండి తమ పిల్లలను కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలి

### - ఏరియాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

రుద్రంపూర్, జూన్ 5 - ప్రభాతవార్త:

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్విరాన్మెంట్ మేనేజర్ సత్యనారాయణ జీఎం కార్యాలయం ఉద్యోగులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ... నేల పునరుద్ధరణ, ఎడారీకరణను, కరువును తట్టుకునే శక్తి అనే నినాదంతో ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని, సింగరేణి సంస్థ హరితహారం కార్యక్రమం దనఆవరా అనేక మొక్కలను నాటడం జరుగుతుందని, తద్వారా వాతావరణ కాలుష్యాన్ని వాతావరణ సమతుల్యాన్ని తోడ్పాటు కలుగుతుందని అన్నారు. ప్రతీ ఉద్యోగి తమ వ్యక్తిగత కర్తవ్యంగా తప్పక మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఎస్ఓటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం హనుమలత, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ సత్యనారాయణ, సేఫ్టీ ఆఫీసర్ కోటేశ్వరరావు, డీజీఎం యోహాన్, మేనేజర్ క్వాలిటీ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నీట్ ఫలితాలలో రెజోనెన్స్ విజయభేరి



హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

ఎన్టీఏ నీట్ 2024 ఫలితాలలో హన్మకొండలోని రెజోనేన్స్ కళాశాల మరోసారి ఫలితాల ప్రభంజనం సృష్టించింది. నీట్ ఫలితాలు విడుదల సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని రెజోనెన్స్ కాలేజీ కార్యాలయంలో రెజొనెన్స్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మా కళాశాల విద్యార్థులు సిహెచ్.ప్రజ్వల్ 720, కే.ఆకాంక్ష 651, సిహెచ్.సాయి 644, బి.నర్సింహారెడ్డి 631, జి.సాయి పవన్ 617, బి.నక్షత్ర 600 మార్కులతో పాటు మరొక 26 మందికి 500 మార్కులకు పైగా సాధించి తమ అభిరుచికి తగ్గట్టుగా ఫ్రీ మెడికల్ సీట్లు సాధింపటకు మార్గం సంగమం చేసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన ఫ్యాకల్టీ బృందాన్ని, తల్లిదండ్రుల సహకారాన్ని, విద్యార్థుల కృషిని కొనియాడుతూ వారందరినీ అభినందించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, లెక్కల రమ్య రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2024 ఎంట్రన్స్ ఫలితాలలో షైన్ విజయకేతనం












హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

నీట్-2024 ఎంట్రన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 578 మార్కులు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధించి షైన్ విద్యాసంస్థలు అగ్రగామిగా నిలివాయని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు రాజేంద్ర కుమార్, మూగల రమ, మూగల రమేష్ యాదవులు సంయుక్తంగా ప్రకటించారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని షైన్ కళాశాల ఆవరణలో నీట్ ఫలితాలు సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయస్థాయిలో 578 మార్కులు సాధించిన టి.హోమప్రియను అభినందించారు. అలాగే బి.శ్రీపూజ 430, విద్యశ్రీ 425, రాయి ముస్కాన్ 378, వీరితో పాటుగా మరో 20 మంది విద్యార్థులు 300 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వల్లనే ఇంతటి విజయాలను సాధించారాని, ఈ విజయాలకు కారణమైన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సమావేశంలో షైన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, కొత్తకొండ శ్రీనివాస్, ప్రవళిక, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ సభలను విజయవంతం చేయండి

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త5:

ఎన్డీ అనుబంధ కార్మిక సంఘం ఇఫ్టూ 5వ మహాసభలు విజయవంతం చేయాలని అసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్షావలి సంఘటిత,అసంఘటితకార్మికులకు పిలుపునిచ్చారు .సందర్భంగ చంద్రకృష్ణమూర్తి మెమోరియల్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులం దరు ఏకం కావలిసిన అవసరం ఉందన్నారు.దీని దృష్ట్యా ఈ నెల 9వ తేదిన చంద్ర కృష్ణమూర్తిభవనంలో నిర్వహించే ఇఫ్టూ 5వ మహాసభను విజయవంతం చేయాలన్నారు.

# తొర్రూరు వార్త

## గ్రామదేవత బొడ్రాయికి జలాభిషేకం



చిన్నగూడూరు, జూన్5,ప్రభాతవార్త

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గ్రామదేవత బొడ్రాయికి మూడవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం గ్రామస్థులు, ఆడపడుచులు మొదటిరోజు బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించి ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబ సమేతంగా గ్రామదేవత బొడ్రాయిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం శ్రీరామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రజా సేవకై నేను సైతం..

### జడ్పిటీసి బరిలో ఉంటా స్వప్న



నర్సింహులపేట, ప్రభాతవార్త

ప్రజా సేవకై నేను సైతం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల జడ్పిటీసి బరిలో ఉంటానని మండలంలోని జయపురం గ్రామానికి చెందిన నెలకుర్తి స్వప్నగోవర్ధన్రెడ్డి ముందుకొస్తున్నారు. బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ.... గత ఎన్నికల్లో బిజేపి నుండి జనరల్ స్థానంలో జడ్పిటీసిగా పోటీచేశామని,ప్రజల్లో మంచి ఆదరణ లభించిందని కానీ కొద్ది ఓట్లతో ఓటమి చెందామని,ప్రస్తుతం ప్రజల్లో బిజేపికి ఆదరణ పెరిగిందని ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో మాత్రం బిజేపి పార్టీ అదిష్టానం అండదండలతో జడ్పిటీసిగా బరిలో ఉండి ప్రజల ఆదరణతో గెలిచి ప్రజాసేవ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నఖిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నర్సింహులపేట, జూన్ 5, ప్రభాతవార్త

నఖిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు,పురుగు మందులను మాత్రమే విక్రయించాలని లేనియెడల వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.షాపుల్లో విక్రయించిన ప్రతి కొనుగోలుకు రైతుకు రశీదు ఇవ్వాలని సూచించారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ ధర్నా

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త5

రాష్ట్రంలో రైతులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎన్డీ అనుబంధ ఏఐకేఎంఎస్‌ల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుటబుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగ ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ,ఎన్నిల సమయంలో రైతులకు కాంగ్రెస్పార్టీ ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ,పెట్టుబడి సహాయం,నిరంతర విద్యుత్,వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు,పురుగు మందులు,ఎరువులు సరిపడ అందుబాటులో ఉంచాలన్నారు.ఇదిఇలా ఉండగ రైతాంగ సమస్యలపై అంతకు ముందు వ్యవసాయ కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించి వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంగయ్య, సారంగపాణి, సీతారాములు, చిన్నస్వామి, లక్ష్మీనారాయణ, మాలు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం సరే,చిరు వ్యాపారుల సంగతేంటి..?

కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త








ఎన్నో సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యతో ఇబ్బందులు పడుతున్న కేసముద్రం మండల వాసులకు ఇబ్బందులు తప్పించే విధంగా రైల్వే శాఖ త్వరలో ఇక్కడ కొత్తగా ఆర్‌యుబి నిర్మించనుంది. రూ.5 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆర్‌యుబి నిర్మాణానికి కసరత్తు ప్రారంభించారు. దీనికి సంబంధించి నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు చెపుతున్నారు. అయితే ఈ నిర్మాణ పనుల వల్ల అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న చిరు వ్యాపారులు తమ జీవనోపాధి పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా అంబేద్కర్ సర్కిల్‌లో చిరు వ్యాపారాలు నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నామని, ఇప్పుడు ఈ ప్రాంతంలో ఆర్‌యుబి నిర్మాణ పనులు ప్రారంభిస్తే తమ వ్యాపార అడ్డాలను కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ఈ అంబేద్కర్ సెంటర్ నుండి జ్యోతిబాపూలే విగ్రహం వరకు, పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి బైపాస్ రోడ్డు మీదుగా మోహన్ థియేటర్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు కూడా మంజూరైనట్లు చెపుతున్న క్రమంలో రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు నడుపుకుంటున్న చిరు వ్యాపారులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఇటు ఆర్‌యుబి నిర్మాణ పనులు, అటు రోడ్డు విస్తరణ పనులతో తమ ఉపాధికి ఎసరొస్తున్నదని తమ దైన్యస్థితి గురించి అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

### మా బ్రతుకులతో ఆడుకోవద్దు...చిరు వ్యాపారి వెంకన్న

అంబేద్కర్ సెంటర్‌లో నలభై యేళ్లుగా చిరు వ్యాపారం చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, ఇప్పుడు నూతన నిర్మాణ పనులు చేపట్టనున్న క్రమంలో తమ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆర్‌యుబి, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభిస్తే తమ అడ్డాలు అక్కడి నుండి తొలిగిస్తారేమోనని భయంగా ఉంది. తమ నిరుపేద కుటుంబాల పరిస్థితిని ధృష్టిలో ఉంచుకొని నూతన నిర్మాణాల వల్ల తమకేలాంటి నష్టం కలగకుండా అధికారులు తమను కాపాడాలి. చిరు వ్యాపారం చేసుకుంటే తప్ప ముద్ద దొరకని పరిస్థితిలో తామున్నాము.చిరు వ్యాపారాలకు నష్టం కలిగించవద్దు...పాన్‌షాప్ నిర్వహకుడు సాయిరాంఅంబేద్కర్ సెంటర్‌లో గత ముప్పయ్యేళ్లుగా పాన్ దుకాణం నడుపుకుంటున్నాము. అప్పటి నుండి తమకు జీవనాధారంగా ఉన్న ఈ వ్యాపారం ద్వారా సమకూరే ఆదాయంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాము. రోడ్డు వెడల్పు పనులు, ఆర్‌యూబి నిర్మాణ పనుల కారణంగా తమ గుమ్చీలు తొలిగించి తమకు అన్యాయం చేయవద్దు. తమ అడ్డాలను తొలిగిస్తే తమ కుటుంబాలు రోడ్డు మీద పడడం తప్ప వేరేదేమీలేదు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా రోడ్డు వెడల్పు పనులు చేసే విధంగా అధికారులు ప్లాన్ తయారు చేసుకోవాలి. తమ జీవితాల గురించి ఆలోచించి చర్యలు తీసుకోవాలి. దీనిపై చిరు వ్యాపారులకు ఒక స్పష్టత ఇవ్వాలి.




## బలరాంనాయక్ గెలుపు పట్ల హర్షం

కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడిగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బలరాంనాయక్ భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల మండలంలోని ఇంటికన్నె కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామపార్టీ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య మాట్లాడుతూ గతంలో కేంద్ర సహాయ మంత్రిగా పని చేసినపుడు బలరాంనాయక్ మానుకోట ప్రాంత అభివృద్ధికి కృషి చేసారని, ఇప్పుడు ఎంపిగా మరోమారు గెలిచిన బలరాంనాయక్ హయాంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేసారు. పార్టీ మండలశాఖ ప్రతినిధులు అయితే సారయ్య, గాదె శ్రీనివాస్, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, బోళన్ల హరీష్, రమేష్, రంజిత్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో బిజెపి విజయోత్సవం

కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త



పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో సంబురాలు జరుపుకున్నారు. కాషాయ రంగులు చల్లుకొని పట్టణ సెంటర్‌లో బాణాసంచా పేల్చి విజయోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పొదిల నర్సింహాంరెడ్డి మాట్లాడుతూ దేవ వ్యాప్తంగా విజయఢంకా మోగించిన బిజెపి తెలంగాణా రాష్ట్రంలో కూడా 8 సీట్లు సాధించి ప్రత్యేకతను చాటుకుందన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులైన ప్రజలు బిజెపి మళ్లీ పట్టం కట్టారన్నారు. ఈ విజయం దేశ, రాష్ట్ర ప్రజలదన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇదే స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఓలం శ్రీశ్రీనివాస్, గాంతి వెంకటరెడ్డి, నాగేశ్వరచారి, ఉపేందర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణరమేష్, మధు, నవనీత్, కరుణాకర్, నాగయ్య, ఐలయ్య, సురేష్, చంద్రకళ, వీరభద్రాచారి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

విద్యుద్ఘాతంతో ఎద్దు మృ త్యు వాత పడిన సంఘటన మం డలంలోని మహేశ్వరం గ్రామ పరిధిలో గల రావ ఖలుస బుధ ̆వారం చోటుచేసుకుంది. వివ రాల ప్రకారం గ్రామానికి చె ందిన అజ్మీర వీరుకు సం బం దించిన ఎద్దు మేత వేస్తుండగా కరెంటు షాక్‌కు గురై మ ృతిచెొందినట్లు బాధిత రైతు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

## రైలుకిందపడి మహిళ మృతి

జనగామ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో రైలుకిందపడి మహిళ దుర్మరణం చెందిన సంఘటన బుధవారం నెలకొంది. సంఘటనలో మృతురాలు జనగామ జిల్లా పాలకుర్తి మండలం సిరిసన్నగూడెం గ్రామానికి చెందిన స్వప్నగా గుర్తించగా, మహిళ మృతిసంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

గణపురం, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు మొక్కటు నాటాలని డిఆర్డిఓ నరేష్, అదనపు డిఆర్డీఓ వసుమతి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గణపురం మండలంలోని మైలారం గ్రామపంచాయితీ అమృత్ సరోవర్ లో డిఆర్డీఓ, భూపాలపల్లి లో అదనపు డిఆర్డీఓ వసుమతి మొక్కలు నాటారు. సేద్యంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం అలాగే ప్రజల రవాణా అవసరాలు పెరగడంతో వాహనాలు వినియోగం, చెట్లు తగ్గిపోవడం, వాతావరణ కాలుష్యం వల్ల వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అందువల్ల విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కలు ప్రాముఖ్యతను వివరిస్తూ పర్యావరణ అనుకూల జీవితం యొక్క ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో భాస్కర్, ఈసి రాజు, పంచాయితీ కార్యదర్శి శనిగారపు నవీన్, టీఏ శ్రావణ్, ఎఫ్ఏ శారద తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

### పలువురిపై కేసు నమోదు

మహబూబాబాద్,జూన్5,ప్రభాతవార్త



ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని డోర్నకల్ మండలంలోని వెన్నారం, తొడేళ్లగూడెం, ముల్కలపల్లి, సీరోలు మండలంలోని మన్నెగూడెం, కొత్తతండా, అందనాలపాడు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై బుధవారం ఎక్సైజ్ సిఐ చిరంజీవి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 22లీటర్ల సారాయిని ధ్వంసం చేశామన్నారు. నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకొని బానోత్ వీరన్న, తేజావత్ వంశీ, రమావత్ బిక్షం, ఆంగోతు వెంకన్నలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగ సారాయి తీయారు చేసినా, నల్లబెల్లం, పటిక అక్రమ రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచారం ఉంటే 8712659014 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెచ్.సి మధు, జి.శ్రీనివాస్, ఎ.వెంకటనర్సయ్య, సత్యనారాయణ, మురళి మనోహర్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలి

కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇందు కొరకు గ్రామగ్రామాన, వీధివీధిన విరివిగా మొక్కలు నాటి చెట్లను పెంచాలని యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్టీ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చెట్లను పెంచడం వల్ల వర్షాలు విరివిగా కురుస్తాయని, వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించే విధంగా రాసిన నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మోహన్, హెచ్‌ఆర్డీ నరేష్, పంచాయతి కార్యదర్శి విజయ్‌సారధి, అంగన్వాడీ టీచర్ సరోజనదేవి, ఆశ వర్కర్ శిరీష, సురేష్, వీరు, నరేష్, రవి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు

భూపాలపల్లి, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం చర్యలు చేపడుతుందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని జీఎం కార్యాలయం ఆవరణలో 52వ ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని ఉద్యోగులు, సిబ్బంది పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏటా జూన్ 5న కార్యక్రమంను నిర్వహించుకోవటం జరుగుతుందని, పర్యావరణకు అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరైన ప్రపంచ అవగాహనను పెంచటానికి చర్యలు చేపడుతున్నామన్నారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం కింద పర్యావరణపై అవగాహన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పండ్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను



నాటడంతో పాటు సంరక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, అధికారులు జోతి, జిఎల్ ప్రసాద్, రవికుమార్, అజ్మీర తుకారాం, సీజే సురేఖ, జి రాజు, క్రాంతికుమార్, బి శ్యాంప్రసాద్, పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యర్థులను మట్టి కరిపించిన తుమ్మల

**-మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి**

**-తుమ్మలను కలసిన ఎంపి. బలరాంనాయక్**

మహబూబాబాద్, ప్రభాతవార్త

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత బుధవారం కాంగ్రెస్ ఎంపి పోరిక బలరాంనాయక్ కాంగ్రెస్ నేతలతో కలసి లోక్‌సభ ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బలరాంనాయక్ ఫోన్‌లో వార్త విలేఖరితో మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్‌లో బలరాంనాయక్ గెలుపుకు తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యూహం ఎంతగానో ఫలించింది. వారు ఇచ్చిన సూచనలు, సలహాలతో ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలు వారి సూచనలు తీసుకొని ముందుకు వెళ్లి పార్టీని విజయ తీరాలకు చేర్చారు. తుమ్మల నాగేశ్వర్ రావు వారి అనుభవంతో ప్రత్యర్థులను మట్టికరిపించడంలో సఫలీకృతు లైయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్ని ప్రజలలోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అయినారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలను ఎండగడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయం సాదించారు. గత పది సంవత్సరాల్లో ఎమ్మెల్యే స్థాయి నాయకులు, అదేవిధంగా చోటా మోటా కార్యకర్తలు ప్రజల సొమ్మును దోచుకున్నారు. తెలంగాణ ప్రజలు



వీటన్నింటిని గమనిస్తూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు ఉంటుందని నమ్మ కంతో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. నామీద ఉంచిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్లమెంట్‌లో కొట్లాడి పార్లమెంట్ నియోజక వర్గాన్ని అవస రమైన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. నా విజయానికి కృషిచేసిన ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, మాజీ ఎంపి ఆర్.సురేం దర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, నూకల నరేష్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తికోయ పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలి

**సోలార్ ప్యానల్స్ తో వ్యవసాయం**

**టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో**

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :



గుత్తికోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ చాంబర్‌లో బుధవారం టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. గుత్తికోయ ప్రాంతాలలో రక్తహీనత, పౌష్టికాహారం లోపంతో బాధపడే చిన్నారులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలని టాటా ట్రస్ట్ సభ్యులలో జిల్లా కలెక్టర్ సమావేశంలో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులు పంట పొలాలలో సోలార్ ప్యానల్స్ వినియోగించడం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, ఆసక్తి కలిగిన రైతులకు సోలార్ ప్యానల్స్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో వాటి ద్వారా వచ్చే ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనిన, జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, మైనార్టీ సంక్షేమ అధికారి టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ రీజినల్ మేనేజర్ భగీరథ గోప్, ఏరియా మేనేజర్ వెంకట్రావ్, మంత్ పాల్గొన్నారు

# వైద్యులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

మహబూబాబాద్,జూన్5,ప్రభాతవార్త



నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్‌సిడి క్లినిక్ తనిఖీ చేసి రిజిస్టర్‌లను, రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలన వాహనం ద్వారా ప్రతి రోజు జిల్లాలోని అన్ని గ్రామాల్లో వయసు మల్లిన, లేవలేని, మంచంపైనే ఉండే ప్రజలకు ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలు, మందుల, ఫిజియోథెరపి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి వివరించారు. ఆసుపత్రిలో కావాల్సినన్ని మందులు అందుబాటులో ఉచంకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు, గీత, ఎన్‌సిడి జిల్లా కోఆర్డినేటర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, ప్రభాతవార్త :



ఎన్నికల పిటీషన్ గడువు ముగిసే వరకు భద్రత నడుమ ఎన్నికల సామాగ్రిని రక్షించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా పరిధిలోని ములుగు అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన మహబూబాబాద్ నుండి కౌంటింగ్ ముగిసిన అనంతరం తిరిగి వచ్చిన ఈవీఎంలు, వివి ప్యాట్ లతో పాటు ఎన్నికల సంబంధ పేపర్ సామాగ్రిని కలెక్టర్ పరిశీలించి గోడౌన్‌లో భద్ర పరిచి, సీల్ వేసి భద్రత కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్ ను 45 రోజుల పాటు ఎన్నికల పిటీషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజ్ కుమార్, సంబంధిత ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.













